www.vishalabharati.com
epaper:vishalabharati.com

మంగళవారం, హైదరాబాద్
22 ఆగస్టు 2023
సంపుటి:1 సంచిక:309

# విశాల భారతి

తెలుగు దినపత్రిక




‘బిగ్ సి’ మూడో దశాబ్ధంలోనూ అగ్రస్థానం
– సంస్థ ఫౌండర్, సీఎండీ బాలు చౌదరి

2



“ గులాబీ బాస్ కేసీఆర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థుల పేర్లను ప్రకటించారు. 115 స్థానాలకు అభ్యర్థులను ఎంపిక చేశారు. చాలావరకూ సిట్టింగులకే టికెట్లు ఖరారు చేశారు. అయితే.. కొన్ని సీట్లలో మాత్రం మార్పులు చేశారు. ఏడుచోట్ల సిట్టింగ్ అభ్యర్థులకు షాక్ ఇచ్చి.. నాలుగు స్థానాల్లో మాత్రం అభ్యర్థుల పేర్లను ప్రకటించకుండా పెండింగ్ లో పెట్టారు.

# 115 మంది అభ్యర్థులతో తొలి జాబితా..

### ఏడుగురు మహిళలకు చోటు

తొలిజాబితాలో ఏడుగురు మహిళలకు బీఆర్ఎస్ పార్టీ చోటు కల్పించింది. మొత్తం 119 అసెంబ్లీ స్థానాలకుగాను 115 స్థానాలలో ఏడింటిని మహిళలకు కేటాయించారు కేసీఆర్. 2018లో నలుగురు మహిళా అభ్యర్థులకు టికెట్లు ఇవ్వగా వారిలో ముగ్గురు విజయం సాధించారు. ఈసారి అదనంగా ముగ్గురు మహిళలకు జాబితాలో స్థానం కల్పించారు. 2018 ఎన్నికల్లో ఆసిఫాబాద్ నుంచి ఓటమిపాలైన కోవా లక్ష్మీతోపాటు మెదక్, ఆలేరు, ఇల్లందు, మహేశ్వరం సిట్టింగ్ ఎమ్మెల్యేలైన పద్మా దేవేందర్ రెడ్డి, గొంగడి సునితా మహేందర్‌రెడ్డి, హరిప్రియా నాయక్, సబితా రెడ్డిలకు ఈసారి కూడా టికెట్లు కేటాయించారు. కాగా, ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్‌కు ఈసారి టికెట్ నిరాకరించారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ స్థానం నుంచి 2018 గెలుపొందిన సాయన్న మరణించడంతో ఆయన కూతురు లాస్య నందితకు సీటు కేటాయించారు కేసీఆర్.

- -కామారెడ్డి, గజ్వేల్ నుంచి కేసీఆర్ పోటీ
- -ఏడుచోట్ల సిట్టింగ్ అభ్యర్థులకు షాక్
- -నాలుగు స్థానాల్లో కొనసాగుతున్న సస్పెన్స్
- -గతంలో పోటీచేసిన 9మందికి ఈసారి దక్కని టిక్కెట్లు
- -ఓసీలకే 50 శాతం టిక్కెట్లు ఖరారు
- -తొలిజాబితాలో ఏడుగురు మహిళలకు చోటు
- -తొలి జాబితాలో నాలుగు కొత్త ముఖాలు
- -95-105 మధ్య సీట్లు వస్తాయని కేసీఆర్ ధీమా

**తెలంగాణ బ్యూరో,విశాల భారతి:**
పెండింగ్ పెట్టినవాటిల్లో జనగామ, నర్సాపూర్, గోషామహల్, నాంపల్లి నియోజకవర్గాలు ఉన్నాయి. వీటిల్లో ఎవరికి సీట్లు కేటాయిస్తరోనన్న సస్పెన్స్ కంటిన్యూ అవుతోంది. మరోవైపు 95105 మధ్య సీట్లు తమకు వస్తాయని, మూడోసారి అధికారంలోకి రావడం పక్కా అని మరోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారు.

**ఆ రెండు స్థానాలు హాట్ టాపిక్**
సూర్యాపేట ప్రగతినివేదనసభ నుంచి ఎన్నికల సమరశంఖం పూరించిన ముఖ్యమంత్రి కేసీఆర్... ఒకరోజు వ్యవధిలో తన గెలుపు గుర్రాలని ప్రకటించారు. నవంబర్, డిసెంబర్‌లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉండగా... ఇంకా షెడ్యూల్ కూడా విడుదలవక ముందే... 4మినహా 115 స్థానాలకు రేసు గుర్రాల్ని అనౌన్స్ చేయడంతో విపక్షాలు బలమైన అభ్యర్థుల కోసం వెతుకులాటలో పడ్డాయి. ముఖ్యమంత్రి కేసీఆర్ రెండు అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేస్తుండటం ఈసారి విశేషం. గజ్వేల్‌తో పాటు కామారెడ్డిలోనూ బరిలో దిగనున్నారు. దీంతో ఈ రెండు స్థానాలూ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారిపోయాయి.

..మిగతా |2| లో

అభ్యర్థుల జాబితా.. 3 లో



# కేసీఆర్ ఓటమిని ఒప్పుకున్నాడు

### లిస్టు చూసినంక రాష్ట్రంలో కాంగ్రెస్ విన్ ఖాయమైంది

2/3 మెజారిటీతో పార్టీ అధికారంలోకి వస్తుంది
కేసీఆర్‌ను రెండు నియోజకవర్గాల్లో ఓడించి తీరుతాం
కేటీ రామారావు సవాల్‌ను స్వీకరిస్తున్నా..
కమ్యూనిస్టులు ఇకనైనా మారాలి.. పోరాటం చేయాలి
టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, విశాల భారతి :**
సీఎం కేసీఆర్ కామారెడ్డికి పారిపోతున్నారని తాను మొదటి నుంచి చెప్తున్నానని టీపీసీపీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ అభ్యర్థుల ప్రకటనపై స్పందించిన ఆయన గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి గొంతులో భయం, ఓటమి స్పష్టంగా కనిపించిందన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థుల లిస్ట్ చూసిన తర్వాత రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందనే నమ్మకం ఏర్పడిందన్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యేల్లో మార్పు చేసి కేసీఆర్ ఓటమిని ఒప్పుకున్నారన్నారు. గజ్వేల్‌లో ఓడిపోతానని భయంతోనే కామారెడ్డిలో పోటీ చేస్తున్నారని.. కేసీఆర్ స్వయంగా తన ఓటమిని ఒప్పుకున్నారని అన్నారు. తెలంగాణ ప్రజలు కేసీఆర్‌ను గజ్వేల్, కామారెడ్డి రెండు స్థానాల్లో ఓడించి తీరుతారని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ సీనియర్ నేత షబ్బీర్ అలీ ఎనలేని సేవ చేశారని.. కేసీఆర్ సొంత జిల్లా సిద్ధిపేటకు వెళ్లకుండా కామారెడ్డికి ఎందుకు వెళ్తున్నారని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.
50 ఎండ్లలో కాంగ్రెస్ ఏం చేసిందని అడగడానికి సీఎం కేసీఆర్‌కు సిగ్గు ఉండాలని, రెండు అవకాశాలు ఇస్తే ఏం చేశారని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. కేసీఆర్ ఉద్యమం చేయడం.. కాకపోతే కాంగ్రెస్ నాయకులు ఉద్యమాన్ని నిలబెట్టారని అన్నారు. 2014 కంటే ముందు జరిగిన ప్రతి నిర్ణయంలో కేసీఆర్ ఉన్నారని, అప్పుడు జరిగింది పాపమే అయితే... ఆ పాపంలో ఆయనకు భాగం ఉన్నట్టే కదా.. ఆనాటి పాపాలకు కేసీఆర్ పాపాల భైరవుడని అన్నారు. తెలంగాణ అభివృద్ధి అంతా కాంగ్రెస్ చేసిందేనని, 50 ఏండ్లలో కాంగ్రెస్ ఏం చేసిందో చర్చకి సిద్ధమా? అని సవాల్

..మిగతా |2| లో

# బీఆర్ఎస్ లిస్టులో మహిళలకు చోటేది?



### 33 శాతమని 3+3 కేటాయించారు..

ఢిల్లీలో చేసిన దొంగ దీక్షలు మరిచారా?
బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి. కిషన్ రెడ్డి

**హైదరాబాద్, విశాల భారతి :**
లోక్‌సభలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలంటూ ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద బంగారు కుటుంబ సభ్యులు దొంగ దీక్షలు చేశారని, కేసీఆర్ ప్రకటించిన బీఆర్ఎస్ అభ్యర్థుల జాబితాలో మహిళలకు చోటేదని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో ప్రశ్నించారు. 33 శాతం అని చెప్పి 3+3 కలిపి 6 సీట్లే మహిళలకు కేటాయించారని ఎద్దేవా చేశారు. ఇదేనా బంగారు కుటుంబానికి వచ్చే లెక్కలని ఆయన ధ్వజమెత్తారు. ఇదేనా మహిళలకు చేయాలనుకున్న న్యాయమని నిలదీశారు. బీఆర్ఎస్ పార్టీ విడుదల చేసిన ఎమ్మెల్యేల జాబితా చూస్తుంటే.. మరోసారి అధికారంలోకి రాలేమని కేసీఆర్ కు అర్థమైనట్లు ఉందని చురకలంటించారు. రోజు రోజుకూ తెలంగాణలో బీజేపీకి

..మిగతా |2| లో

# ఒంటరిగానే పోటీ చేద్దాం

- ఏ పార్టీతోనూ పొత్తుల్లేవ్..
- టీడీపీ హయాంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు చెప్పాలి
- టీటీడీపీ నేతలతో చంద్రబాబు



**హైదరాబాద్, విశాల భారతి :**
తెలంగాణలో ఏ పార్టీతో పొత్తుల్లేవని ఒంటరిగానే టీడీపీ పోటీ చేస్తుందని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు తెలంగాణ నేతలకు చెప్పారు. సోమవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో తెలంగాణ టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, పొలిట్ బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి తో పాటు పలువురు ముఖ్య నేతలతో చంద్రబాబు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాసాని నిర్వహించే బస్సు యాత్ర .. పోటీ చేసే అభ్యర్థులపై మరియు తెలంగాణ లో రాజకీయ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. పలు నియోజవర్గంలో పార్టీ పరిస్థితి లపై చేసిన కార్యక్రమాలపై చంద్రబాబు నాయుడుకు వివరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఏ పార్టీతో తెలంగాణలో కలిసి పోటీ చేసే పరిస్థితి లేదని ఒంటరిగా చేయడానికే సిద్ధపడాలన్నారు . తెలంగాణలో అభివృద్ధి చేసింది తెలుగుదేశం అని ఏమి చేశామో ప్రజలకు క్రింది స్థాయి వరకు తీసుకపోవాలన్నారు. రాష్ట్రంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడంతో హైదరాబాద్ అభివృద్ధి చెందిందని దేశంలో

..మిగతా |2| లో



# కమ్యూనిస్టులకు బిగ్ షాక్

### సీట్లు కేటాయించని కేసీఆర్

చేరో రెండు స్థానాలు అడిగిన సీపీఐ, సీపీఎం
పట్టించుకోని గులాబీ బాస్
ఎమ్మెల్సీలు ఇస్తామని ఆఫర్ ..వాపపక్షాల దారి ఎటు?

**విశాలభారతి, హైదరాబాద్:**
బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ సీఎం కేసీఆర్ కమ్యూనిస్టులకు షాక్ ఇచ్చారు. పొత్తులపై కామ్రేడ్‌లు పెట్టుకున్న ఆశలపై నీళ్లు చల్లారు. మునుగోడు బైపోల్ టైంలో కమ్యూనిస్టుల మద్దతు తీసుకున్నారు కేసీఆర్. దీంతో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్, సీపీఐ, సీపీఎం మధ్య పొత్తు ఉంటుందని ప్రచారం జరిగింది. కానీ, కేసీఆర్ మాత్రం ఉభయ కమ్యూనిస్టు పార్టీలకు షాకిస్తూ ఏకంగా 115 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించారు. కేవలం నాలుగు స్థానాలను మాత్రమే పెండింగ్‌లో పెట్టారు. ఆ నాలుగు స్థానాలు కూడా కమ్యూనిస్టులు కోరిన స్థానాల జాబితాలో లేవు. దీంతో కమ్యూనిస్టులతో పొత్తు లేదనే విషయాన్ని చాలా క్లారిటీగా చెప్పేశారు కేసీఆర్.మునుగోడు ఉపఎన్నిక టైంలో బీఆర్ఎస్‌కు సీపీఐ, సీపీఎం మద్దతిచ్చాయి. ఆ నియోజకవర్గంలో కమ్యూనిస్టులకు చెప్పుకోదగ్గ ఓటు బ్యాంకు ఉండటంతో ఆ రెండు పార్టీల నేతలను ప్రగతిభవన్‌కు పిలిచి చర్చలు జరిపారు కేసీఆర్. ఆ పార్టీల జాతీయ నేతలు సైతం ప్రగతిభవన్‌లో కేసీఆర్‌తో చర్చలు జరిపారు. జాతీయ రాజకీయాల్లోనూ కలిసి పనిచేయాలని నిర్ణయించారు. కమ్యూనిస్టుల మద్దతుతో మునుగోడు ఉపఎన్నికలో దాదాపు పది వేల ఓట్ల మెజార్టీతో బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి.. ప్రత్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిపై విజయం సాధించారు. అసెంబ్లీ ఎన్నికల్లో తమకు చెరో 5 స్థానాలు ఇవ్వాలని సీపీఐ,

..మిగతా |2| లో



# బీఆర్ఎస్ కు కేసీఆరే కొరివి పెట్టుకుండు

- ఆయన రెండుచోట్లు ఓడిపోతారు
- కుంభకర్ణుడు + నరకాసురుడు =కేసీఆర్
- ధుర్యోధనుడిలా కండకావరంతో కేటీఆర్
- కేసీఆర్ బిడ్డ శూర్పణకకే అక్కలాంటిది
- మేనల్లుడు గుంటనక్కను మించినోడు
- సడ్డకుడి కొడుకు నాకుడు.. పేకుడు.. పీకుడు
- రాహుల్ గాంధీకి ఇండియా కు ఫుల్ ఫాం తెలియదు
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్

2

# 115 మంది అభ్యర్థులతో తొలి జాబితా..

**మొదటిపేజీ తరువాయి**

**9మందికి సీట్లు నిరాకరణ**

గతంలో పోటీచేసిన 9మందికి ఈసారి టిక్కెట్లు దక్కలేదు. స్టేషన్‌ఘన్‌పూర్‌లో రాజయ్యకు బదులు కడియం శ్రీహరికి.. ఉప్పల్‌లో సుభాష్‌రెడ్డి స్థానంలో లక్ష్మారెడ్డికి.. వైరాలో రాములు నాయక్‌ను తప్పించి మదన్‌లాల్‌కు ఛాన్సిచ్చారు. వేములవాడలో చెన్నమనేని రమేశ్ బదులు చెల్మడ లక్ష్మీనర్సింహారావుకు.. ఆసిఫాబాద్‌లో ఆత్రం సక్కు ప్లేసులో కోవా లక్ష్మికి.. ఖానాపూర్‌లో రేఖానాయక్‌ను కాదని జాన్సన్ నాయక్, హుజూరాబాద్ స్థానంలో కౌశిక్‌రెడ్డిలకు అవకాశం ఇచ్చారు. బోథ్‌లో రాథోడ్ బాపూరావ్‌కు బదులు అనిల్ జాదవ్‌ను... కోరుట్లలో ఎమ్మెల్యే విద్యాసాగర్ బదులు ఆయన కుమారుడు సంజయ్‌ని ఎంపిక చేసారు గులాబీబాస్. కంటోన్మెంట్ సీటు సాయన్న కూతురు లాస్య నందితకు కేటాయించారు.

**రెడ్డి, వెలమలకే అత్యధికం**

తాజా లిస్టులో ఓసీలకు 58, బీసీలకు 23, ఎస్సీలకు 19, ఎస్టీలకు 12, ముస్లింలకు 3 సీట్లు కేటాయించారు. వీరిలో ఏడుగురు మహిళలకు అవకాశం దక్కింది. రెడ్డిలకు 40, వెలమలకు 11, కమ్మవర్గానికి 5 సీట్లు దక్కగా.. బ్రాహ్మణ, వైశ్య సామాజికవర్గాలకు ఒక్కో టిక్కెట్ లభించింది.

**ఎమ్మెల్సీ, రాజ్యసభ, ఎంపీ అవకాశాలున్నయ్**

బీఆర్ఎస్ సముద్రం లాంటిది. టికెట్లు రానంత మాత్రాన చిన్నబుచ్చుకుని భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు. పార్టీలోనే ఉంటూ అభ్యర్థులను గెలిపించుకోవాలి. రాబోయే రోజుల్లో వారికి కూడా మంచి అవకాశాలు వస్తాయి. రాజకీయ జీవితమంటే ఎమ్మెల్యేగా పనిచేయడమే కాదు.. ఎమ్మెల్సీ, రాజ్యసభ, ఎంపీ ఇలా అనేక అవకాశాలు ఉంటాయి. చాలా మంది జిల్లా పరిషత్ చైర్మన్లు అయ్యే అవకాశం ఉంటుంది. ఈ ఎన్నికల్లోనూ భారీ విజయం సాధించి తెలంగాణను ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తామని కేసీఆర్ అన్నారు.

**నాలుగు కొత్త ముఖాలు**

ఈసారి జాబితాలో మరో నాలుగు కొత్త ముఖాలు ఉన్నాయి. ములుగు జడ్పీ చైర్‌పర్సన్ నాగజ్యోతి ములుగు నియోజకవర్గంలో పోటీ చేస్తారు. కంటోన్మెంట్‌లో దివంగత ఎమ్మెల్యే సాయన్న కుమార్తె లాస్య నందిత, హుజూరాబాద్‌లో ఎమ్మెల్సీ కౌషిక్ రెడ్డి, దుబ్బాకలో మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి పోటీ చేస్తారు. సీట్లు వచ్చిన వారందరికీ కేసీఆర్ అభినందనలు తెలియజేశారు. టికెట్లు రానివారికి మల్టీపుల్ అవకాశాలు ఉంటాయన్నారు. చిన్నబుచ్చుకుని, హడావుడి పడి భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని సూచించారు. తప్పకుండా రాబోయే రోజుల్లో అవకాశాలు వస్తాయని భరోసా ఇచ్చారు.

**శుభ ముహూర్తంలో జాబితా విడుదల**

ఏదైనా కార్యం తలపెట్టే ముందు శుభముహూర్తం చూసుకొని ప్రారంభించడం మన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అలవాటు. శ్రావణ సోమవారం మధ్యాహ్నం 2.38గంటలకు ధనుర్లగ్న శుభాంశములో పార్టీ అభ్యర్థుల జాబితాను కేసీఆర్ ప్రకటించారు. ధనస్సు యుద్ధరాశి, లగ్నానికి గురుదృష్టి భాగ్యంలో ధర్మకర్మాధిపతుల యుతి రాజయోగ కారకము ప్రతాపాధిక్యాన్ని ఇస్తుందని పండితులు చెబుతారు

# కేసీఆర్ ఓటమిని ఒప్పుకున్నడు

**మొదటిపేజీ తరువాయి**

విసిరారు. 2014 నుండి 2023 వరకు రూ. 23 లక్షల కోట్ల బడ్జెట్‌తో సీఎం కేసీఆర్ ఏం చేశారో చర్చకు సిద్ధమా? అన్నారు. ఉచిత విద్యుత్, పెన్షన్ లాంటి ఆలోచన చేసింది.. ఇచ్చింది కాంగ్రెస్ అని, కాంగ్రెస్ 50 ఏళ్లలో ఏం చేసిందో.. ఏం చేయలేదో దీనిపై చర్చకి సీఎం కేసీఆర్ సిద్ధమా? అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. కేసీఆర్ తన తల్లితండ్రుల పేర్లు తప్పా మిగితావన్నీ అబద్ధాలే చెప్తారన్నారు. 'కేసీఆర్ తన భవన్ గోడలపై రాసుకో... కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది. నాలుగువేల పెన్షన్ ఇస్తాం.. కాంగ్రెస్ అంతా షబ్బీర్ అలీకి అండగా ఉండి కేసీఆర్ పని పడుతాం' అని అన్నారు. ఏ పెద్ద ఒప్పందం జరిగినా... పది రోజులకు మంత్రి కేటీఆర్ విదేశాలకు వెళ్తారని.. ప్రజలు నీళ్లలో మునిగి చనిపోయారు.. కేటీఆర్ వాళ్ళ దగ్గరికి ఎందుకు వెళ్లడం లేదని ప్రశ్నించారు. కేటీఆర్ చేసిన సవాలును స్వీకరిస్తున్నామన్నారు. 119 అభ్యర్థులతో పైసలు, మందు పంచమని ఓట్లు వేపిస్తా, మీరు సిద్ధమేనా? అని సవాల్ విసిరారు. యాదాద్రికి రమ్మంటారా?.. నాంపల్లి దర్గాకి రమ్మంటారా?.. మెదక్ చర్చికి వెళ్దామా? అమర వీరుల స్థూపం దగ్గర ప్రమాణం చేయమన్నా మేం సిద్ధమే అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.





కాంగ్రెస్ పార్టీ లో చేరిన ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖ నాయక్ భర్త శ్యామ్ నాయక్. కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, తెలంగాణ ఇన్చార్జి మాణిక్ రావు ఠాక్రే

# ఒంటరిగానే పోటీ చేద్దాం

**మొదటిపేజీ తరువాయి**

మొట్టమొదటిసారిగా ఔటర్ రింగ్ రోడ్ నిర్మాణానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. విజన్ 2020 పెట్టి అభివృద్ధి చేశామని నేడు విజన్ 2047 తో మందుకు సాగుతున్నామన్నారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ ఉండడం చారిత్రాత్మ అవసరమని తెలంగాణలో పార్టీ గెలవాలన్నారు .రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో చూసిన తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు నేటికీ ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు. మన పార్టీపై ఉన్న ప్రేమ అభిమానం తెలంగాణ నాయకులు ఉపయోగించుకోవాలన్నారు. త్వరలోనే అందరితో మాట్లాడి అభ్యర్థుల జాబితా ప్రకటించుటకు చర్యలు తీసుకుంటామన్నారు అభ్యర్థులను ప్రకటించిన తర్వాత బస్సు యాత్ర చేపట్టాలని నాయకులకు సూచించారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్. పోలిట్ బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి.పార్టీ జాతీయ క్రమశిక్షణ సంఘం సభ్యులు బంటు వెంకటేశ్వర్లు. జాతీయ కార్యదర్శి కాసాని వీరేశం. అలి మస్కతి. సామ భూపాల్ రెడ్డి. జక్కలి ఐలయ్య యాదవ్. బందరు వెంకటేష్‌తో పాటు పోటీ చేసే అభ్యర్థులు తదితరులున్నారు.

# బీఆర్ఎస్ లిస్టులో మహిళలకు చోటేది?

**మొదటిపేజీ తరువాయి**

పెరుగుతున్న ఆదరణ చూసి కేసీఆర్‌లో ఆందోళన మొదలైందన్నారు. అందుకే గజ్వేల్‌తోపాటు కామారెడ్డి నుంచి పోటీ చేయాలని నిర్ణయించారని ఎద్దేవాచేశారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలతోపాటుగా బీజేపీకి అన్నివర్గాల్లో పెరుగుతున్న గ్రాఫ్ కారణంగా కేసీఆర్ లో నెలకొన్న భయానికి ఇది నిదర్శనంగా చెప్పుకొచ్చారు. హైదరాబాద్ పరిధిలో బీఆర్ఎస్, మజ్లిస్ కలిసి 29 సీట్లు గెలవాలని కేసీఆర్ ప్రెస్ మీట్లో చెప్పారని, మతోన్మాద మజ్లిస్ అభ్యర్థులను గెలిపించేందుకు, ఆ పార్టీ వ్యతిరేక ఓట్లు చీలేందుకు ఆయా ప్రాంతాల్లో ఒవైసీ చెప్పిన అభ్యర్థులను బరిలో దించుతూ.. దోస్తుకు మద్దతుగా నిలుస్తున్నారని కిషన్ రెడ్డి ధ్వజమెత్తారు. మెజారిటీ ఎమ్మెల్యేలకు మళ్లీ సీట్లు ఇవ్వడం ద్వారా.. కేసీఆర్ ఎన్నికల్లో ఓటమిని అంగీకరించినట్లు స్పష్టమవుతోందన్నారు. ఐదేళ్లుగా ఆ ఎమ్మెల్యేలు వాళ్ల నియోజకవర్గాల్లో చేస్తున్న అవినీతి, అక్రమాలకు పచ్చజెండా ఊపినట్లుందని ఆయన ఎద్దేవాచేశారు. నిజాయితీగా పోటీచేస్తే ఎలాగూ గెలిచేది లేదు కాబట్టి కనీసం అక్రమంగా సంపాదించిన డబ్బుతోనైనా ప్రయత్నించాలనేది కేసీఆర్ ఆలోచిస్తున్నట్లున్నారని కిషన్ రెడ్డి ఎద్దేవాచేశారు.

# 'బిగ్ సి' మూడో దశాబ్దంలోనూ అగ్రస్థానం

**– సంస్థ ఫౌండర్, సీఎండీ బాలు చౌదరి**




**హైదరాబాద్, విశాల భారతి :** బిగ్ సి సంస్థ మూడో దశాబ్దంలోనూ అగ్రస్థానంలోనే నిలిచిందని సంస్థ ఫౌండర్, సీఎండీ బాలు చౌదరి తెలిపారు. బిగ్‌సి బ్రాండ్ అంబాసిడర్ సినీ నటుడు మహేశ్ బాబుతో కలిసి ప్రముఖ మొబైల్ కంపెనీ శామ్‌సంగ్ కొత్తగా తయారు చేసిన 'శాంసంగ్ గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 5', 'శాంసంగ్ గెలాక్సీ జెడ్ ఫ్లిప్5', మోడల్స్‌ను ఆవిష్కరించిన సందర్భంగా హైదరాబాద్‌లో ఆయన బిగ్ సి ఇతర డైరెక్టర్లతో కలిసి మీడియాతో మాట్లాడారు. రిటైల్ స్టోర్ వినియోగదారులకు అత్యుత్తమ సేవలు, అమ్మకాలను అందించాలనే ఉద్దేశ్యంతో బిగ్ సి సంస్థను 2002లో విజయవాడలో తొలి స్టోర్ ను ప్రారంభించానన్నారు. అప్పటికీ మొబైల్ మార్కెట్ స్థాయి 2 శాతం మాత్రమే అయినా.. బిగ్ సి వినియోగదారులకు నమ్మకమైన సేవలందించేందుకు కృషి చేశామన్నారు. మొబైల్ ఫోన్ కొనుగోలు చేయక ముందే దానికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని ఉపయోగించే విధానాన్ని వినియోగదారులకు అందుబాటులో ఉంచడం ద్వారా.. మొబైల్ ఫోన్ల అమ్మకాల్లో బిగ్ సి ఉన్నతమైన ప్రమాణాలు నెలకొల్పిందని చెప్పారు. రెండు దశాబ్దాల ప్రయాణాన్ని సక్సెస్‌గా పూర్తి చేసుకున్నామని, మూడో దశాబ్దంలోనూ అగ్రస్థానాన్ని కొనసాగిస్తున్నామని వివరించారు. ఉద్యోగుల సంఖ్య ప్రస్తుతం ఉన్న 2,500 నుంచి 4,000 వేలకు చేరుతుందన్నారు. 20 ఏళ్లలో ఏపీ, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల్లో 250కి పైగా స్టోర్లు నెలకొల్పి అద్భుతమైన అమ్మకాలతో 5 కోట్ల మంది వినియోగదారులకు నమ్మకమైన సేవలతో నేడు బిగ్ సి చరిత్ర సృష్టిస్తోందన్నారు. రాబోయే రెండేళ్లలో బిగ్ సి 4 టైయర్, 5 టైయర్ చెందిన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టితో మరో 150 స్టోర్లు ప్రారంభించేందుకు పూర్తిగా రెడీ అయిందన్నారు. 2022-2023 ఆర్థిక సంవత్సరానికి గాను బిగ్ సి టర్నోవర్ 1000కోట్లు ఉందని ఈ ఆర్థిక సంవత్సరానికి 1500 కోట్లు టర్నోవర్ సాధించే విధంగా పనిచేస్తున్నామన్నారు. 2006 నుంచి బ్రాండ్ అంబాసిడర్ల కాన్సెప్ట్‌ను నియమించుకుంటున్నామని ఒక రిటైల్ కంపెనీ బ్రాండ్ అంబాసిడర్‌ను నియమించుకోవడం భారత్‌లో అదే తొలిసారి అన్నారు. ఆర్డర్ ప్లేస్ చేసిన 90 నిమిషాల్లోనే బిగ్‌సి తన విస్తారమైన నెట్‌వర్క్ ద్వారా వినియోగదారులకు వారు కోరిన మొబైల్‌ను 90 నిమిషాలలో అందజేస్తోందన్నారు. టెలికాం రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా మొబైల్స్ తయారీ సంస్థలతో కలిసి కస్టమర్లకు ఆధునిక మోడళ్లను అందిస్తున్నామని బిగ్‌సి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వై. స్వప్నకుమార్ తెలిపారు. రాబోయే రోజుల్లో 5 జి కొత్త రికార్డులు నమోదు చేయనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతిష్టాత్మకమైన మొబైల్ శాంసంగ్ గెలాక్సీ జెడ్ పోల్డ్ 5,శాంసంగ్ గెలాక్సీ జెడ్ ఫ్లిప్ 5 మొబైల్స్ ఏపీ, తెలంగాణలోని తమ అన్ని బిగ్ సి షోరూమ్స్‌లో అందుబాటులో ఉంచామని, ఈ మొబైల్స్ కొనుగోలుపై రూ. 23,000 ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు.

# మేమంతా హరీశ్ వెంటే..



**విశాలభారతి, హైదరాబాద్:** బీఆర్ఎస్ ఫస్ట్ లిస్ట్ కొంతమంది నేతలకు కోపం తెప్పించింది. లిస్ట్ బయటకు రాకముందే మైనంపల్లి హన్మంత్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తన కుమారుడికి టికెట్ ఇవ్వకపోతే బాగుండదని హెచ్చరించారు. హరీశ్ రావుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. హరీశ్ రావు బతుకు తనకు తెలుసని.. ఆయన ట్రంక్ పెట్టె పట్టుకొని.. రబ్బర్ చెప్పులు వేసుకొని వెలమ హాస్టల్ కు వెళ్లడం తనకు తెలుసని వ్యాఖ్యానించారు. కాగా ఈ వ్యాఖ్యలపై తాజాగా మంత్రి కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తామంతా హరీశ్‌రావు వెంట ఉంటామని చెప్పారు. ''పార్టీ ఆవిర్భావం నుంచి హరీశ్‌రావు పార్టీతో ఉన్నారు. ఆయన మూలస్తంభంగా కొనసాగుతారు'' అని కేటీఆర్ ట్వీట్ చేశారు. హరీశ్‌రావుపై సోమవారం ఉదయం మైనంపల్లి ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. మెదక్‌లో హరీశ్‌రావు పెత్తనం చేస్తున్నారని, అంతుచూసే వరకు వదలబోనని హెచ్చరించారు. వచ్చే ఎన్నికల్లో హరీశ్‌రావును అడ్రెస్ లేకుండా చేస్తానని మండిపడ్డారు. తన కుమారుడికి మెదక్ టికెట్ ఇస్తేనే తాను పోటీ చేస్తానని మైనంపల్లి అన్నారు. తిరుమల శ్రీవారిని దర్శించుకున్న అనంతరం మైనంపల్లి మీడియాతో మాట్లాడారు. ''హరీశ్‌రావు మెదక్‌లో పెత్తనం చేస్తున్నారు. ఒక డిక్టేటర్‌లా ప్రవర్తిస్తున్నారు. హరీశ్‌రావు గతం గుర్తుంచుకోవాలి. ఒక ట్రంకు డబ్బా, రబ్బరు చెప్పులతో వెలమ హాస్టల్‌కు వచ్చిన రోజులు నేను చూశాను. నేను ఒక హీరోగా యూఎస్ నుంచి వస్తే.. ఆయన చెప్పులేసుకొని ఉన్నారు. నాకన్నా చాలా చిన్నవాడు. ఇవాళ ఏదో గొప్పనేతగా ప్రవర్తించడం మంచిది కాదు. ఇక్కడ ఎవరూ తగ్గేది లేదు. సిద్దిపేట అభివృద్ధి చెందింది. మరి మెదక్ ఎందుకు కాలేదు. హరీశ్‌రావు.. మిమ్మల్ని వదిలేది లేదు. ఈ సారి నా దృష్టి అంతా నా కుమారుడిపైనే ఉంది. మరోమారు ఎన్నికల్లో సిద్దిపేట నుంచి పోటీ చేస్తాను. మీకు సిద్దిపేటలో అడ్రస్ లేకుండా చేస్తా. నాకు, నా కుమారుడికి టికెట్ ఇవ్వకపోతే స్వతంత్రులుగానైనా బరిలోకి దిగుతాం. కొవిడ్ సమయంలో తన కుమారుడు ఎంతో ప్రజాసేవ చేశాడు. దాదాపు రూ.8 కోట్ల మేర సొంత డబ్బులు ఖర్చు చేశాడు'' అని మైనంపల్లి తెలిపారు.

# బీఆర్ఎస్ కు కేసీఆరే కొరివి పెట్టుకుండు

**హైదరాబాద్, విశాల భారతి:**

కుంభకర్ణుడు, నరకాసురుడిని కలిపితే సీఎం కేసీఆర్ అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ ఘాటు విమర్శలు చేశారు. హైదరాబాద్ లో సోమవారం నిర్వహించిన సంయుక్త మోర్చాల సమావేశంలో 'బండి' హాజరై మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కు మూడిందని, అవినీతిపరులు, భూకబ్జాలతో ప్రజలను వేధించిన ఎమ్మెల్యేలందరికీ టిక్కెట్లివ్వడం ద్వారా బీఆర్ఎస్ పార్టీకి ఆయనే కొరివి పెట్టుకుంటున్నారని వ్యాఖ్యానించారు. దళిత బంధులో ఎమ్మెల్యేలు 30 శాతం కమీషన్లు దండుకుంటున్నారని స్వయంగా కేసీఆరే చెప్పారని, అలాంటి వారందరికీ టిక్కెట్లు ఇచ్చారంటే ఆలోచించుకోవాలని తెలంగాణ ప్రజలను కోరారు. సిట్టింగ్ ఎమ్మెల్యేల భూ కబ్జాదారులని, అవినీతిపరులని విమర్శించారు. వాళ్లవల్ల తెలంగాణ సర్వనాశనమైందని బండి ధ్వజమెత్తారు. స్వయంగా కేసీఆరే 'దళిత బంధు' పేరుతో సిట్టింగ్ ఎమ్మెల్యేలు 30 శాతం కమీషన్లు తీసుకుంటున్నరని చెప్పారని, మళ్లీ అలాంటి అవినీతిపరులందరికీ టిక్కెట్లు ఇచ్చారంటే ఏమనుకోవాలన్నారు. మళ్లీ గెలిచి దోచుకోవాలని కేసీఆర్ చెబుతున్నట్లే కదా అని పేర్కొన్నారు. తాను కేసీఆర్ కుటుంబం గురించి చెప్పి చెప్పి విసిగిపోయానని పేర్కొన్నారు. ధుర్యోధనుడివలే అహంకారం తలకెక్కి కండకావరంతో కేటీఆర్ ఉన్నాడని, కేసీఆర్ బిడ్డ శూర్పణకకే అక్క అని విమర్శలు గుప్పించారు. కేసీఆర్ మేనల్లుడు పైకి సుద్దపూస అని, లోపల గుంట నక్కగా మండిపడ్డారు. కేసీఆర్ సద్దకుడి కొడుకు.. నాకుడు, పీకుడు, పేకుడు గాడని ఘాటుగా స్పందించారు. గజ్వేల్ లో ఓడిపోతాడనే భయంతో కేసీఆర్ కామారెడ్డిలో కూడా పోటీ చేస్తానంటున్నాడని ఆయన విరుచుకుపడ్డారు. అసలు కేసీఆర్ కామారెడ్డిలో గెలుస్తాడా? అని మండిపడ్డారు. ఎంఐఎం సహకారంతో గెలవాలనుకుంటున్నాడని ఎద్దేవాచేశారు. కామారెడ్డి, గజ్వేల్ లో సీఎం ఓడిపోవడం ఖాయమని, బీఆర్ఎస్ ఓటమి తథ్యమన్నారు. బీఆర్ఎస్ లో లొల్లి స్టార్టయిందని, టిక్కెట్లు రానోళ్లంతా పోలోమంటూ వలస వెళ్లడానికి సిద్ధమయ్యారన్నారు. ఎన్నికలయ్యే దాకా కేసీఆర్ కొత్త కొత్త సినిమాలు చూపిస్తాడని, ఈ మూడు నెలలు ఠంచన్ గా జీతాలిస్తాడన్నారు. ఇద్దరికో ముగ్గురికో డబుల్ బెడ్రూంలు, దళిత బంధు, కొత్త పెన్షన్లు, కొత్త రేషన్ కార్డులు జారీ చేసి ఎన్నికలు పూర్తయ్యాక అన్ని బంద్ పెడతాడని ధ్వజమెత్తారు. ఇక కాంగ్రెస్ పార్టీ ఎగిరెగిరిపడుతోందని, గతంలో జరిగిన ఉప ఎన్నికల్లో ఆ పార్టీకి డిపాజిట్లే రాలేదనే విషయాన్ని గుర్తుంచుకోవాలని చురకలంటించారు. అసలు రాహుల్ గాంధీకి ఇండియా కు పుల్ ఫాం కూడా తెలియదని బండి సంజయ్ ఎద్దేవాచేశారు.

# కమ్యూనిస్టులకు బిగ్ షాక్

**మొదటిపేజీ తరువాయి**

సీపీఎం కేసీఆర్‌ను డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది. కేసీఆర్ మాత్రం నల్గొండ, ఖమ్మం జిల్లాల్లో చెరో సీటు ఇచ్చేందుకు సుముఖత వ్యక్తం చేశారని సమాచారం. అయితే ఈ అంశంపై చర్చలు జరిపేందుకు నెల క్రితమే కమ్యూనిస్టులు కేసీఆర్ అపాయింట్‌మెంట్ కోరగా..ఆయన స్పందించలేదని తెలుస్తోంది. మారిన రాజకీయ పరిస్థితుల్లో కమ్యూనిస్టులతో పొత్తు కన్నా..వారు వేరుగా పోటీ చేయడమే తమకు కలిసి వస్తుందని కేసీఆర్ భావిస్తున్నారట. వైఎస్సార్టీపీ, ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ నేతృత్వంలోని బీఎస్పీతో పాటు ఉభయ కమ్యూనిస్టు పార్టీలు వేర్వేరుగా పోటీ చేయడం వల్ల వ్యతిరేక ఓటు చీలి బీఆర్ఎస్‌కు లాభం చేకూరుతుందనేది కేసీఆర్ వ్యూహంగా తెలుస్తోంది.

ఇక బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హ్యాండివ్వడంతో ఇప్పుడు కమ్యూనిస్టుల దారి ఏటనేది ఆసక్తిగా మారింది. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ ప్రధాన భాగస్వామిగా ఉన్న ఇండియా కూటమిలో సీపీఐ, సీపీఎం భాగంగా ఉన్నాయి. దీంతో తెలంగాణలోనూ కమ్యూనిస్టులు కాంగ్రెస్‌తో వెళ్తారా.. లేదా ఒంటరిగానే బరిలో దిగుతారా.. అనేది తేలాల్సి ఉంది.



# పట్నం, గంప గోవర్ధన్ కు బంపర్ ఆఫర్

- కేబినేట్ లోకి తీసుకోనున్న కేసీఆర్
- రేపు ప్రమాణస్వీకారం చేసే అవకాశం
- ఎన్నికలు దగ్గరకు వస్తున్న వేళ ఊహించని పదవులు

**విశాలభారతి, హైదరాబాద్:** గులాబీ బాస్ కేసీఆర్ వ్యూహాలు అంత తేలిగ్గా ఎవరికీ అంతుపట్టవు. విపక్షాలను అనూహ్య రీతిలో దెబ్బ కొట్టడం.. వారి ఆశలు ఆవిరి చేయడం ముఖ్యమంత్రి కేసీఆర్ స్టైల్. తాజాగా ఆయన కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం టికెట్లు దక్కని పట్నం మహేందర్ రెడ్డి, గంప గోవర్ధన్ ను కేబినేట్ లోకి తీసుకున్నారు. బుధవారం రాజ్ భవన్ లో ప్రమాణ స్వీకారం చేయనున్నట్లుగా పట్నం మహేందర్ రెడ్డి మీడియాకు చెప్పారు. తెలంగాణ కేబినెట్ పునర్ వ్యవస్థీకరణపై చాలా కాలంగా ప్రచారం జరుగుతోంది. ఈటల రాజేందర్ ను కేబినెట్ నుంచి బర్తరఫ్ చేసినప్పటి నుండి .. పునర్ వ్యవస్థీకరణ ఉంటుందని అనుకున్నారు. కానీ కేసీఆర్ మాత్రం ఈటల రాజేందర్ శాఖల్ని హరీష్ రావుకు కేటాయించారు. కేబినెట్ పునర్ వ్యవస్థీకరణ చేయలేదు.

అయితే ఇప్పుడు వచ్చే ఎన్నికల్లో తప్పని పరిస్థితుల్లో టిక్కెట్లు నిరాకరించిన ఇద్దరికి మంత్రి పదవులు ఇవ్వాలని అనుకున్నారు. తాండూరు నుంచి టిక్కెట్ ఆశించిన పట్నం మహేందర్ రెడ్డి, కామారెడ్డి టిక్కెట్ ను కేసీఆర్ కోసం త్యాగం చేస్తున్న గంప గోవర్ధన్ కు చాన్సివ్వాలని కేసీఆర్ నిర్ణయించినట్లుగా తెలుస్తోంది. అయితే ప్రస్తుతం కేబినెట్లో ఒక్క పోస్టే ఖాళీగా ఉంది. దీంతో మంత్రి సబితా ఇంద్రారెడ్డితోనూ రాజీనామా చేయించాలని అనుకుంటున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. మరో వైపు గవర్నర్ పుదుచ్చేరిలో ఉన్నారు. మంత్రి వర్గసభ్యుల ప్రమాణస్వకారం గురించి ప్రభుత్వం నుంచి సమాచారం పంపారు. బుధవారం రాజ్ భవన్ లో ఇద్దరు మంత్రులతో ప్రమాణ స్వీకారం చేయించే అవకాశం ఉంది.

అయితే కొత్తగా ప్రమాణ స్వీకారం చేసే వారి పదవి కాలం చాలా స్వల్పమే. ఎన్నికలు జరిగి ఫలితాలు వచ్చే వరకూ మాత్రమే పదవిలో ఉంటారు. ఒక వేళ బీఆర్ఎస్ గెలిచినా వారికి మళ్లీ చాన్సిస్తేనే మంత్రులు అవుతారు. లేకపోతే పదవి కోల్పోతారు. నిజానికి మంత్రులుగా ప్రమాణస్వీకారం చేసినా వారు చేయగలిగిందేమీ ఉండదు. ఎందుకంటే.. ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిన తరవాత మంత్రులుగా కూడా చేయడానికి ఏమీ ఉండదు. ఏ నిర్ణయాలూ తీసుకోలేరు. ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తోంది. అయితే మంత్రులుగా మాత్రమే ఉంటారు. వారిద్దరూ పార్టీ మారకుండా కేసీఆర్ ఈ ఆఫర్ ఇచ్చారన్న అభిప్రాయం రాజకీయవర్గాల్లో వినిపిస్తోంది.

మంత్రి పదవులు ఉన్నందున వారు ఇతర పార్టీల్లో చేరి పోటీ చేయడానికి కూడా అవకాశం ఉండదు. ఆ తర్వాత పార్లమెంట్ ఎన్నికల్లో లేకపోతే.. ఎమ్మెల్సీగానో అవకాశం ఇస్తానని కేసీఆర్ బుజ్జగించి ఉంటారని చెబుతున్నరు. పట్నం మహేందర్ రెడ్డి కీలక నేత. ఆయన పార్టీ నుంచి వెళ్లిపోతే.. ఆయన సోదరుడు కొడంగల్ అభ్యర్థి కూడా వెళ్లిపోతారు. వికారాబాద్ జిల్లాలో బీఆర్ఎస్ కు గట్టి దెబ్బ తగులుతుంది. అందుకే ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లుగా చెబుతున్నారు



# కాళేశ్వరం అవినీతిపై యాక్షన్ మొదలైంది

– బీజేపీలోకి వచ్చేవాళ్లే తప్ప.. వెళ్లే వాళ్లు లేరు
– ఎవరెవరు చేరుతరో ఈ నెల 27న మీరే చూస్తరు
– ఈ ప్రెస్‌మీట్ జస్ట్ ట్రైలర్ మాత్రమే..
– త్వరలో బీజేపీ అభ్యర్థుల లిస్ట్
– బీజేపీ ఎన్నికల ఇన్ చార్జి ప్రకాశ్ జవదేకర్



**హైదరాబాద్, విశాల భారతి :**

కాళేశ్వరం పేరుతో సీఎం కేసీఆర్ అవినీతికి పాల్పడ్డారని, కాళేశ్వరం అవినీతిపై యాక్షన్ ఎప్పుడో ప్రారంభమైందని బీజేపీ ఎన్నికల ఇన్ చార్జి ప్రకాశ్ జవదేకర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నీళ్లు నిధులు నియామకాల పేరుతో గద్దెనెక్కిన సీఎం.. 9 ఏండ్లలో టీచర్, యూనివర్శిటీ ల్లో రిక్రూట్ మెంట్ కూడా చేపట్టలేదని విమర్శించారు. ఇచ్చిన నోటిఫికేషన్ లో పేపర్ లీకేజీకి పాల్పడ్డారని మండిపడ్డారు. ఉద్యోగాలు కేవలం కేసీఆర్ కుటుంబీకులైన కేటీఆర్, కవిత, సంతోష్, హరీష్ రావుకు మాత్రమే దక్కాయని ఫైరయ్యారు. కేసీఆర్ ఏ జిల్లా పర్యటనకు వెళ్తే ఆ జిల్లాలో ముందస్తు అరెస్టులు చేపడుతున్నారని ఆయన విమర్శించారు. మాజీ మంత్రి, ఒక మహిళ అని చూడకుండా డీకే అరుణను అడ్డుకొని అరెస్ట్ చేయడంపై జవదేకర్ ధ్వజమెత్తారు. బీజేపీలోకి వచ్చే వాళ్లే తప్పా తిరిగి వెళ్లే వారు లేరని స్పష్టం చేశారు. చేరే వారెవరనేది ఈ నెల 27వ తేదీన చూస్తారని వెల్లడించారు. ఈ ప్రెస్ మీట్ కేవలం ట్రైలర్ మాత్రమేనని, త్వరలోనే బీజేపీ అభ్యర్థుల లిస్ట్ ప్రకటిస్తామని జవదేకర్ తెలిపారు. తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు.



కే.చంద్రశేఖర్‌రావు (కామారెడ్డి), (గజ్వేల్)

# 115 మంది అభ్యర్థులతో తొలి జాబితా..

గులాబీ బాస్ కేసీఆర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థుల పేర్లను ప్రకటించారు. 115 స్థానాలకు అభ్యర్థులను ఎంపిక చేశారు. చాలావరకూ సిట్టింగులకే టికెట్లు ఖరారు చేశారు. అయితే.. కొన్ని సీట్లలో మాత్రం మార్పులు చేశారు. ఏడుచోట్ల సిట్టింగ్ అభ్యర్థులకు షాక్ ఇచ్చి.. నాలుగు స్థానాల్లో మాత్రం అభ్యర్థుల పేర్లను ప్రకటించకుండా పెండింగ్ లో పెట్టారు.



కల్వకుంట్ల తారక రామారావు (సిరిసిల్ల)



తన్నీర్ హరీశ్‌రావు (సిద్దిపేట)



కోనేరు కోనప్ప, (సిర్పూర్) | బాల్క సుమన్, (చెన్నూరు) | దుర్గం చిన్నయ్య (బెల్లం పల్లి) | నడిపెల్లి దివాకర్ రావు (మంచిర్యాల) | కోవ లక్ష్మి (అసిఫాబాద్) | భూక్య జాన్సన్ రాథోడ్ నాయక్ (ఖానాపూర్) | జోగు రామన్న (ఆదిలాబాద్) | అనిల్ జాదవ్ (బోథ్) | అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి (నిర్మల్) | గడ్డిగారి విట్టల్‌రెడ్డి (ముధోల్) | ఆశన్నగారి జీవన్ రెడ్డి (ఆర్మూర్) | షకీల్ అమీర్ మహ్మద్ (బోధన్)

హన్మంత్ షిండే (జుక్కల్) | పోచారం శ్రీనివాస్ రెడ్డి (బాన్సువాడ) | జాజుల సురేందర్ ఎల్లారెడ్డి | బిగాల గణేష్ (నిజామాబాద్ అర్బన్) | గోవర్ధన్ బాజి రెడ్డి (నిజామాబాద్ రూరల్) | కల్వకుంట్ల విద్యాసాగర్ రావు (కోరుట్ల) | ఎం పద్మాదేవేందర్ రెడ్డి (మెదక్) | బి.లక్ష్మారెడ్డి (ఉప్పల్) | వి శ్రీనివాస్ గౌడ్ (మహబూబ్‌నగర్) | బానోత్ మదన్‌లాల్ (వైరా) | వీఎం అబ్రహం (అలంపూర్) | సుంకే రవిశంకర్ (చొప్పదండి)

కేపీ వివేకానందుడు (కుత్బుల్లాపూర్) | కొనింటి మాణిక్ రావు (జహీరాబాద్) | కొప్పుల ఈశ్వర్ (ధర్మపురి) | కందాల ఉపేందర్ రెడ్డి (పాలేరు) | కాలే యాదయ్య (చేవెళ్ల) | కాలేరు వెంకటేష్ (అంబర్‌పేట) | k. ప్రభాకర్ రెడ్డి (మునుగోడు) | చల్లా ధర్మారెడ్డి (పరకాల) | చిట్టెం రాంమోహన్ రెడ్డి (మక్తల్) | చిరుమర్తి లింగయ్య (నకిరేకల్) | శానంపూడి సైదిరెడ్డి (హుజూర్‌నగర్) | వి.వెంకటేశ్వరరావు (కొత్తగూడెం)

మంచిరెడ్డి కిషన్‌రెడ్డి (ఇబ్రహీంపట్నం) | మహా రెడ్డి భూపాల్ రెడ్డి (నారాయణ ఖేడ్) | మాధవరం కృష్ణారావు (కూకట్‌పల్లి) | యం. హనుమంతరావు (మల్కాజిగిరి) | రసమయి బాలకిషన్ (మానుకొండూరు) | వేముల ప్రశాంత్ రెడ్డి (బాల్కొండ) | వొడితెల సతీష్ కుమార్ (హుస్నాబాద్) | సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి (వనపర్తి) | రేగా కాంతారావు (పినపాక) | రమావత్ రవీంద్ర కుమార్ (దేవరకొండ) | యెలగానమోని అంజయ్య (షాద్‌నగర్) | మెచ్చా నాగేశ్వరరావు (అశ్వారావుపేట)

బండ్ల కృష్ణమోహన్ రెడ్డి (గద్వాల్) | బానోత్ హరిప్రియ (ఇల్లందు) | బి.శంకర్‌నాయక్ (మహబూబాబాద్) | బీరం హర్షవర్ధన్ రెడ్డి (కొల్లాపూర్) | సామ సుందర్‌రెడ్డి (యాకత్‌పుర) | బడే నాగజ్యోతి (ములుగు) | దానం నాగేందర్ (ఖైరతాబాద్) | డి.వినయ్ భాస్కర్ (వరంగల్ పశ్చిమ) | నన్నపునేని నరేందర్ (వరంగల్ తూర్పు) | సండ్ర వెంకటవీరయ్య (సత్తుపల్లి) | లక్ష్మీనర్సింహారావు (వేములవాడ) | కోరుకంటి చందర్ (రామగుండం)

కంచర్ల భూపాల్ రెడ్డి (నల్గొండ) | ఎస్ రాజేందర్ రెడ్డి (నారాయణపేట) | ఎర్రబెల్లి దయాకర్ రావు (పాలకుర్తి) | ఆల్ల వెంకటేశ్వర్ రెడ్డి (దేవరకద్ర) | తీగల అజిత రెడ్డి (మలక్‌పేట) | అరెకపూడి గాంధీ (శేరిలింగంపల్లి) | అరూరి రమేశ్ (వర్ధన్నపేట) | తొలకంటి ప్రకాశ్ గౌడ్ (రాజేంద్రనగర్) | కడియం శ్రీహరి (స్టేషన్ ఘన్‌పూర్) | తలసాని శ్రీనివాస్ యాదవ్ (సనత్‌నగర్) | డీఎస్ రెడ్యానాయక్ (డోర్నకల్) | డాక్టర్ మెతుకు ఆనంద్ (వికారాబాద్)

చర్లకోల లక్ష్మా రెడ్డి (జడ్చర్ల) | గొంగిడి సునీత (ఆలేరు) | గువ్వల బాలరాజు (అచ్చంపేట) | గుర్కా జైపాల్ యాదవ్ (కల్వకుర్తి) | గుంటకండ్ల జగదీష్ రెడ్డి (సూర్యాపేట) | గాదరి కిషోర్ కుమార్ (తుంగతుర్తి) | తెల్లం వెంకట్ రావు (భద్రాచలం) | పైళ్ల శేఖర్ రెడ్డి (భువనగిరి) | పెద్ది సుదర్శన్‌రెడ్డి (నర్సంపేట) | పువ్వాడ అజయ్ కుమార్ (ఖమ్మం) | పి రోహిత్ రెడ్డి (తాండూరు) | కొప్పుల మహేశ్‌రెడ్డి (పరిగి)

బొల్లం మల్లయ్య యాదవ్ (కోదాడ) | లాస్య నందిత (కంటోన్మెంట్) | ముఠా గోపాల్ (ముషీరాబాద్) | మహమ్మద్ సల్లా ఉద్దీన్ లోధి (చార్మినార్) | మాగంటి గోపీనాథ్ (జూబ్లీహిల్స్) | అలీ బక్రీ (బహదూర్‌పురా) | లింగాల కమల్ రాజు (మధిర) | మర్రి జనార్దన్ రెడ్డి (నాగర్ కర్నూల్) | పి.సబితా ఇంద్రారెడ్డి (మహేశ్వరం) | దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి (ఎల్బీనగర్) | దాసరి మనోహర్ రెడ్డి (పెద్దపల్లి) | ఎ కృష్ణయ్య కార్వాన్

డాక్టర్ సంజయ్ కుమార్ (జగిత్యాల) | చింతా ప్రభాకర్ (సంగారెడ్డి) | చామకూర మల్లారెడ్డి (మేడ్చల్) | గూడెం మహిపాల్ రెడ్డి (పటాన్‌చెరు) | గంగుల కమలాకర్ (కరీంనగర్) | క్రాంతి కిరణ్ చంటి (ఆందోల్) | G. వెంకట రమణారెడ్డి (జయశంకర్ భూపాలపల్లి) | పట్నం నరేందర్ రెడ్డి (కొడంగల్) | నోముల భగత్ (నాగర్జున సాగర్) | నల్లమోతు భాస్కర్ రావు (మిర్యాలగూడ) | టి పద్మారావు (సికింద్రాబాద్) | ఎం. సీతారాంరెడ్డి (చాంద్రాయన్‌గుట్ట)



## నేడు మెగా హెల్త్ క్యాంప్

**అమనగల్లు,విశాలభారతి:** తలకొండపల్లి మండలంలోని చుక్కాపూర్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఈనెల 22న నిర్వహించే మెగా ప్రజలందరూ హెల్త్ క్యాంపునుసద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ పిఆర్ఓ పాషా కోరారు. ఆమనగల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన ఏమిరెడ్డి భారతమ్మ మాధవరెడ్డి ల జ్ఞాపకార్థం వారి కుమారులు నిర్వహిస్తున్నారు. ఈ శిబిరంలో అన్నిరకాల జబ్బులను పరీక్షించి రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేస్తారు. చుక్కాపూర్ ఉమ్మడి గ్రామపంచాయతీలోని తండాల ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# కూరగాయల ధరలు తగ్గుదల

**అధిక ధరల నుండి ఉపశమనం పొందిన ప్రజలు**



**ఆర్మూర్ ,విశాలభారతి:** గత రెండు నెలల నుండి కూరగాయల ధరలు అధికంగా ఉండడంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారు, టమాట పచ్చిమిర్చి గత రెండు నెలలుగా ధరలు రికార్డ్ స్థాయిలో ఉండేవి నందిపేట్ మండలంలోని సోమవారం వారానికి ఒకసారి జరిగే సంతలో కిలో టమాట ప్రస్తుతం రూ. 30 గత రెండు నెలల క్రితం 190 కిలో పచ్చిమిర్చి ప్రస్తుతం రూ. 50 గత రెండు నెలల క్రితం 120 రూపాయలు బీరకాయ ప్రస్తుతం కిలో రూ 60 గత నెల క్రితం వంద రూపాయలు బెండకాయ ప్రస్తుతం కిలో 40 గత రెండు వారాల కింద కిలో 60 దొండకాయ ప్రస్తుతం ధర 40 గత రెండు వారాల క్రితం కిలో 70 రూపాయలు కూరగాయల ధరలు భారీగా తగ్గడంతో సంతలో ప్రజలతో కిక్కిరిసిపోయింది జూన్ జూలై నెలలో అధిక వర్షాలు కురవడంతో దిగుబడి తగ్గి కూరగాయల ధరలు ఆకాశాన్ని అంటాయి టమాట పచ్చిమిర్చిని మహారాష్ట్ర నుండి దిగుమతి చేసుకునేవారు ఇప్పుడున్న పరిస్థితుల్లో పంట రావడంతో కొనుగోలుదారులకు అందుబాటులోకి వచ్చాయి, వచ్చే రెండు మూడు వారాల్లో కూరగాయల ధరలు భారీగా తగ్గుదల ఉంటుందని వ్యాపారస్తులు అంటున్నారు

**బొగ్గుట సాయన్న కొనుగోలుదారుడు**


గత రెండు నెలల నుండి కూరగాయలు కొందామంటే భయపడేది ఎందుకంటే ఒక్క సారి వారంలో ఒకసారి జరిగే సంతకు అంగడి పోదామంటే కనీసం 700 రూపాయలు ఖర్చవుతుంది ఇప్పుడున్న జరలను బట్టి 350 నుండి 400 రూపాయలలో వారానికి సరిపడు కూరగాయలు కొనుగోలు చేయడం జరిగింది ధరలు ఇదేవిధంగా ఉంటే బాగుండేది

**రోహిత్ ఉద్యానవన అధికారి ఆర్మూర్ డివిజన్**

వేసవిలో అధిక ఉష్ణోగ్రత వలన కూరగాయల సాగు విస్తీర్ణం తగ్గుతుంది ఎందుకంటే అధిక వేడి వలన కూరగాయల పూత మరియు పిందెలు రాలుతాయి అదేవిధంగాకూరగాయల విస్తీర్ణం తగ్గడంతో ఒక్కసారిగా మార్కెట్లో డిమాండ్ పెరిగి అధిక ధరలు నమోదు అయ్యాయి కూరగాయలు సాగు చేసే రైతులు మార్కెట్లో డిమాండ్ ను బట్టి సాగు చేసుకుంటే అధిక దిగుబడులు పొంది లాభాలు పొందుతారు. వచ్చే 60,70 రోజులలో మరింత కూరగాయలపంట చేతికి వస్తుంది కావున మార్కెట్లో ధరలు తగ్గే అవకాశం ఉంది.

# రాష్టంలో మళ్ళీ బీఆర్ఎస్ పార్టీ దే హ్యాట్రిక్ విజయం

- రాష్టంలో మళ్ళీ బీర్ఎస్ పార్టీ దే హైట్రిక్ విజయం
- శేరిలింగంపల్లిలో భారీ మెజారిటీతో గెలిచి గులాబీ జెండా ఎగురవేస్తాం
- ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి,విశాలభారతి:** తన పై నమ్మకం ఉంచి రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ అభ్యర్థిగా మళ్ళీ నన్ను ప్రకటించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్ లకు ప్రభుత్వ విప్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం మాట్లాడుతూ..నా పై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా మరింత బాధ్యత తో రెట్టింపు ఉత్సహంతో పనిచేసి ముచ్చటగా మూడో సారి భారీ మెజారిటీతో గెలిచి శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అగ్రగామిగా నిలబెట్టడానికి నా వంతు కృషి చేస్తానని ఆయన చెప్పారు.నా వెన్నంటి నిలిచిన శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజానీకానికి, బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు, కార్పొరేటర్లకు, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులకు,బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు,వార్డ్ మెంబర్లకు, ఏరియా కమిటీ ప్రతినిధులకు, ఉద్యమకారులకు,పాత్రికేయ మిత్రులకు,అభిమానులకు, శ్రేయభిలాషులకు,కాలనీల అసోసియేషన్ సభ్యులకు, కాలనీ వాసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## హత్ సే హత్ అభియాన్,7వ రోజు పల్లె పల్లెకు పాదయాత్ర

**విశాలభారతి,బెల్లంపల్లి:** ఏఐసీసీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ, ఎలక్షన్ కమిటీ మెంబర్ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు మంచిర్యాల డి.సి.సి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖమ్మ ఆదేశానుసారంగా 7వ రోజు పల్లె పల్లెకు కాంగ్రెస్ పార్టీ పాదయాత్ర లో భాగంగా పెద్దన్న పల్లి గ్రామం నుండి పాదయాత్ర ప్రారంభం చేస్తూ సోమగుడం భరత్ కాలనీ దుబ్బగూడం పాత బెల్లంపల్లి మన్నెంగూడ ఆకెనపల్లి పాదయాత్ర అనంతరం భోజనం చేసి తదుపరి నేతకానివాడ, లింగాపూర్ కొనసాగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బాకం మల్లేష్, మాజీ ఎంపిటిసి ధరణి సత్యనారాయణ, సోమగూడెం ఎంపిటిసి మల్లమ్మ, మాజీ ఎంపిటిసి వెంకటలక్ష్మి, రాష్ట్ర మహిళా కార్యదర్శి రొడ్డ శారద,బెల్లంపల్లి నియోజకవర్గం నాయకులు, నాతరి స్వామి ,కాసిపేట్ మండల అధ్యక్షులు వేముల కృష్ణా, టి పి సి సి ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి ప్రభాకర్, ఎం. డి ఆఫ్జల్, గెల్లి జయరాం యాదవ్ , బెల్లంపల్లి నియోజకవర్గ నాయకులు ఎం. డి హనీఫ్, బావనపెల్లి స్వామి, బండి లక్ష్మణ్, మొండయ్య, వెంకట్ యాదవ్,సమ్మిరెడ్డి, బండి రాజు, ఆడెపు మహేష్, కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు



## కేసీఆర్ విశ్వాసాన్ని నిలబెడతా

- సీఎం కేసీఆర్ కు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు.
- షాద్ నగర్ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్.

**షాద్ నగర్,విశాలభారతి:** ముఖ్యమంత్రి కేసీఆర్ నాపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయను. ఆయన నాకు గుర్తింపు ఇచ్చి రెండు సార్లు ఎమ్మెల్యే చేశారు.నాలుగోసారి మళ్ళీ అవకాశం ఇచ్చారు. తనను ఆశీర్వదిస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని షాద్ నగర్ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ అన్నారు. సోమవారం షాద్ నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడారు. తనపై ఎంతో విశ్వాసం ఉంచి నాలుగు పర్యాయాలు పార్టీ తరపున పోటీ చేసేందుకు అవకాశం కల్పించారని సంతోషం వ్యక్తం చేశారు. రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందానని మూడోసారి కూడా ప్రజల సహకారంతో గెలిచి ఈ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో మరోసారి పనిచేస్తానని అన్నారు. మొదటినుండి తనపై పెట్టిన విశ్వాసం ఎంతో గొప్పదని ఆయన ఆశయాల అడుగుజాడల్లో నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తానని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కు మనస్ఫూర్తిగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. ప్రజలు, మీడియా, పార్టీ శ్రేణుల సహకారం ఎంతో గొప్పదని అందరికీ అందుబాటులో ఉండి మరింత అభివృద్ధి చేసేందుకు తనను ఆశీర్వదించాలని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ కోరారు.ప్రతి పక్షాలు ఎన్ని ఆరోపణలు విమర్శలు చేసిన ప్రజలు మాత్రం బీఆర్ఎస్ పార్టీ వెంటే ఉంటారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ రాజా వరప్రసాద్,జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మున్సిపల్ చైర్మన్ నరేందర్,ఎంపీపీ ఖజా ఇద్రీస్, నాయకులు లక్ష్మణ్ నాయక్, తాండ్ర వెంకట్ రెడ్డి, పాతూరి వెంకట్రావు, చిలకమర్రి రవీందర్ రెడ్డి, నందారం అశోక్ యాదవ్, బీశ్వ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా నాయకులను అవమానించిన కేసీఆర్

- 33 శాతం మహిళ రిజర్వేషన్ కోసం మోడీని డిమాండ్ చేసిన కవిత వాళ్ళ అయ్యాను ఎందుకు డిమాండ్ చేయలేదు?
- ఎమ్మెల్సీ కవిత తెలంగాణ మహిళలకు క్షమాపణ చెప్పాలి
- మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి



**శేరిలింగంపల్లి,విశాలభారతి:** జనాభాలో 50 శాతం ఉన్న మహిళలకు బిఆర్ఎస్ పార్టీ 119 స్థానాల్లో 7గురు మహిళలకు టికెట్ ఇచ్చి తెలంగాణ మహిళలను అవమానించిందని చందానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా సోమవారం ఆమె మాట్లాడుతూ లిక్కర్ స్కాం నుండి దేశ ప్రజలను పక్కదారి పట్టించేందుకు కవిత మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అని ఢిల్లీలో డ్రామా ఆడి తెలంగాణలో వచ్చే సరికి 3 శాతం టిక్కెట్లు ఇస్తూ మహిళలను అవమాన పరచడాన్ని తీవ్రంగా కడిస్తున్నమని ఆమె మండిపడ్డారు.ఢిల్లీలో ధర్నా చేసి బీజేపీని 33 శాతం మహిళ రిజర్వేషన్ ఇవ్వాలి అని మోడీని డిమాండ్ చేసిన కవిత మరి తెలంగాణలో వాళ్ళ అన్నయ్యను ఎందుకు ఒప్పించలేకపోయారని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్సీ కవిత, ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ మహిళలకు క్షమాపణ చెప్పాలన్నారు. పదేపదే కవిత చేసిన ధర్నాలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులంతా పట్టుమని పది మంది మహిళలకు మీ సొంత పార్టీలో టిక్కెట్లు ఇవ్వకుండా అవమానిస్తుంటే ఎందుకు నోరు మెదపటం లేదని, మంత్రులు ప్రజాప్రతినిధులను నవత రెడ్డి విమర్శించారు.బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ మహిళలను చిన్న చూపు చూసినందుకు మహిళలందరు రాబోయే ఎన్నికల్లో ఓట్ల ద్వారా బుద్ధి చెప్పాలని అహంకార దొర ప్రభుత్వాన్ని గద్దె మంచి ఫామ్ హౌస్ కే పరిమితం చేయాలని పిలుపునిచ్చారు.



## అక్రమ నిర్మాణాలు కూల్చివేసిన పంచాయతీ సిబ్బంది

**ఆత్మహత్య ప్రయత్నం చేసిన బాధితులు.**

**షాద్ నగర్,విశాలభారతి:** షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలకేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయం ఎదుట పంచాయతీ రోడ్డును ఆక్రమించుకొని నిర్మించిన నిర్మాణాలను గ్రామపంచాయతీ సిబ్బంది సోమవారం జేసీబీ తో తొలగించారు. గ్రామానికి చెందిన భోగ మల్లయ్య పంచాయతీ అనుమతి లేకుండా రోడ్డుపైన రేకుల షెడ్డు నిర్మించాడని, గ్రామ కార్యదర్శి రెండుసార్లు నోటీసులు జారీ చేసిన స్పందించకపోవడంతో గ్రామపంచాయతీ సిబ్బంది జెసిబి సహాయంతో తొలగించారు. దీంతో బాధితుడు తాను ఎలాంటి అక్రమ నిర్మాణాలు చేపట్టలేదని తన ఇంటి ఆవరణలోనే రేకుల షెడ్డు నిర్మించుకున్నట్లు వాగ్వివాదానికి దిగాడు. గ్రామంలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్న గ్రామ సర్పంచ్ గాని పంచాయతీ కార్యదర్శి గాని పట్టించుకోవడం లేదని తెలిపారు. కక్ష సాధింపుతోనే తన రేకుల షెడ్డును తొలగించారని మల్లయ్య, అతని భార్య ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించారు.మండల కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్మికులు బాధితులని అడ్డుకొని పోలీసులకు అప్పజెప్పారు.

## గాంధీని భారీ మెజారిటీతో గెలిపించుకుంటాం



## బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు సిందం శ్రీకాంత్

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** సీఎం కేసీఆర్ ఎన్నికల జాబితాలో ప్రభుత్వ విప్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ పేరును మొదటి లిస్టులోనే ప్రకటించడంతో హైదర్ నగర్ డివిజన్ బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిందం శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ వివాసానికి వెళ్లి ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా తీసుకెళ్లేలా కృషి చేస్తున్న నాయకులు గాంధీ అన్నారు. భవిష్యత్తులో మరింత అభివృద్ధి జరగాలంటే గాంధీని ఎమ్మెల్యేగా గెలుపించుకోవాలని నాయకులు,కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సాద రమేష్, నర్సింగరావు,విష్ణు,ఫయాజ్, తదితరులు పాల్గొన్నారు.



## మూడవసారి గెలుపు ఖాయం

- వచ్చే ఎన్నికలలో ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపిస్తాం.
- టికెట్ ఖాయం కావడంతో బారాస పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు

**ఆర్మూర్ ,విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు బారాస పార్టీ ఎమ్మెల్యేలకు సోమవారం రోజున పార్టీ తరపున టికెట్లు ప్రకటించడంతో పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు అదేవిధంగా ఆర్మూర్ నియోజకవర్గం నుండి మూడవసారి ఎమ్మెల్యే జీవన్ రెడ్డి పేరును ఖరారు చేయడంతో నియోజకవర్గంలో ప్రజలు పెద్ద ఎత్తున టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు వచ్చే ఎన్నికలలో ఆర్మూర్ ఎమ్మెల్యే పీయుసి చైర్మన్ బారాస పార్టీ అధ్యక్షులు ఆశన్న గారి జీవన్ రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామని నాయకులు తెలిపారు ఆర్మూర్ పట్టణంలో పూజా నరేందర్ ఆధ్వర్యంలో మరియు నందిపేట మండలంలోని బారాస పార్టీ అధ్యక్షులు మాచర్ల సాగర్ ఎంపీపీ వాకిడి సంతోష్ రెడ్డి, వెల్మల్ గ్రామంలో వెలుమల్ రాజన్న, కేజీ సురేష్ , మాయాపూర్ గ్రామంలో సర్పంచ్ మెరుగు అనురాధ సుభాష్ గౌడ్, ఐలాపూర్ గ్రామంలో మీసాల సుదర్శన్, ఎర్రటి మోహన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున టపాసులు పేల్చి మిఠాయిలు పంచుకొని సంబరాలు చేసుకొని నినాదాలు చేశారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆర్మూర్ అంటే జీవన్ రెడ్డి జీవన్ రెడ్డి అంటే ఆర్మూర్ అని వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించుకొని అభివృద్ధి చెందిన నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తాడని దిమ వ్యక్తం చేశారు గతంలో కంటే ఎక్కువ నిధులు తీసుకొచ్చి అన్ని రంగాలలో ఆర్మూర్ ను ముందు ఉంచారు, ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బారాస పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



## హరితహారంతోనే ఆకుపచ్చని తెలంగాణ

**భీమ్‌గల్ మున్సిపల్ చైర్ పర్సన్ కన్నె ప్రేమలత సురేందర్**

**బాల్కొండ,విశాలభారతి:** సీఎం కేసిఆర్ ప్రవేశ పెట్టిన హరితహారం తోనే తెలంగాణ ఆకుపచ్చగా మారిందని భీమ్‌గల్ మున్సిపల్ చైర్ పర్సన్ కన్నె ప్రేమలత సురేందర్ అన్నారు.సోమవారం పట్టణంలోని 4,5,6వార్డులో చైర్మన్ ప్రేమలత సురేందర్ తో పాటు కౌన్సిలర్లు బాల భగత్,బోదిరే నర్సయ్య, గంగాధర్ ప్రజలకు మొక్కలను పంపిణీ చేశారు .ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రతి ఏటా నిర్వహిస్తున్న హరితహారం కార్యక్రమంలో నాటిన మొక్కలు నేడు వృక్షాలుగా మారి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతున్నాయాన్నారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో వారు మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది,మెప్మా ఆర్.పిలు,వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గాంధీకి శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్టులు



**శేరిలింగంపల్లి,విశాలభారతి:** ప్రభుత్వ విప్,శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరికెపూడి గాంధీని సీఎం కేసీఆర్ మొదటి లిస్టులోనే ఆయన పేరును ప్రకటించిన నేపథ్యంలో శేరిలింగంపల్లి సీనియర్ జర్నలిస్టులు గాంధీ నివాసానికి వెళ్లి ఆయనకు శాలువాతో సన్మానించి పూల మొక్క అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో లక్ష్మణ్,భూమేష్,ప్రణయ్ ముదిరాజ్,సాద నరేష్, ఉన్నారు.



## దుర్గం చిన్నయ్య కి టికెట్ కేటాయింపు తో అంబరాన్నంటిన సంబరాలు

**బెల్లంపల్లి,విశాలభారతి:** మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్ ఆధ్వర్యంలో 17వ వార్డులో బెల్లంపల్లి నియోజకవర్గంలో దుర్గం చిన్నయ్య కి మూడవసారి టికెట్ కేటాయింపు చేసిన సందర్భంలో బస్తీ ప్రజలందరూ బాణాసంచా కాలుస్తూ బస్తి ప్రజలందరము ఏకతాటిగా నిలబడి నియోజకవర్గంలో చిన్నన్న చేసిన అభివృద్ధి వాడవాడల వినిపించి రాబోయే ఎన్నికల్లో చిన్నన్న ని భారీ మెజారిటీతో గెలిపిస్తామని తెలిపారు మూడవసారి టికెట్ ఇచ్చిన కెసిఆర్ కి వార్డు ప్రజలందరూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షులు దాసరి రమేష్, 18వ వార్డు అధ్యక్షులు కుంభాల రాజేష్, బిఆరెఎస్ నాయకులు రాగం శెట్టి సతీష్, బొద్దుల తిరుపతి, బియాల అంజి, తీగల వెంకటేష్, బండి శ్రీనివాస్ గౌడ్, వనమాల శ్రీనివాస్,పైడిమల్ల చంద్రశేఖర్, మహిళా అధ్యక్షురాలు సత్యవతి కౌసల్య పద్మ మరియు బస్తి ప్రజలు పాల్గొన్నారు

# నల్లగొండ జిల్లాలో ఎగిరేది బీఆర్ఎస్ జెండానే



**చిట్యాల, విశాలభారతి :** నల్లగొండ జిల్లాలో ఎగిరేది బిఆర్ఎస్ జెండానే అని బిఆర్ఎస్ పార్టీ ఉద్యమ కారుడు రాష్ట్ర నాయకులు సంజయ్ దాస్ అన్నారు. ఈ సందర్భంగా సంజయ్ దాస్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్, మంత్రి జగదీశ్ రెడ్డి నాయకత్వంలో 12ఎమ్మెల్యే స్థానాలు గెలుస్తామని అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం కేసీఆర్, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి నాయకత్వంలో 12 ఎమ్మెల్యే స్థానాలు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సీఎం కేసీఆర్ మంత్రి జగదీశ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి గత కాంగ్రెస్ టిడిపి పాలనలో జరగలేదని అన్నారు. 30 వేల కోట్లతో జిల్లాలో యాదద్రి థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారని పనులు పూర్తికావొస్తోంది అన్నారు. ఇది రైతులకు ఎంతో సుభ సూచికమన్నారు. ఉమ్మడి జిల్లాలో ఇప్పటికే రెండు మెడికల్ కాలేజీలు, నలగొండ ఐటీ పార్క్,నకిరేకల్ లో పెండింగ్ లో ఉన్న ఉదయ సముద్రం ప్రాజెక్టుని పూర్తి చేసిన ఘనత సీఎం కేసీఆర్ కు మంత్రి జగదీశ్ రెడ్డి ముఖ్యంగా నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు దక్కుతుందని అన్నారు. యాదాద్రి దేవాలయాన్ని తిరుపతి కి దీటుగా అభివృధి చేశారన్నారు. నిన్న సూర్యాపేటలో జరిగిన ప్రగతి నివేదన సభకు అశేష జనం హాజరై విజయవంతమైనది అన్నారు. కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.మరి నల్లగొండ జిల్లాలో ప్రతి పల్లెలో, పట్టణాల్లో మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో పూర్తయినాయి అన్నారు. సీఎం కేసీఆర్ ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాల ఫలాలను అందించారన్నారు. రాష్ట్ర మంత్రి జగదీశ్ రెడ్డి నాయకత్వంలో ఉమ్మడి జిల్లాలోని 12 మంది ఎమ్మెల్యేలు ప్రజల సంక్షేమం కోసం రాత్రింబవళ్లు కష్టపడ్డారని రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో 12 మంది ఎమ్మెల్యేలను మరొకసారి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# ఉమ్మడి నల్గొండలో ఎగిరేది గులాబీ జెండానే

- **12 స్థానాలు గెలిచి కేసీఆర్ నమ్మకాన్ని నిలబెడతాం**
- **విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి**



**సూర్యాపేట, విశాల భారతి :** ఉమ్మడి నల్గొండ జిల్లాలోని 12 నియోజకవర్గాల్లో ఎగిరేది గులాబీ జెండానే అని సూర్యాపేట ఎమ్మెల్యే, రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సూర్యాపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా జగదీశ్ రెడ్డి ఎంపికవ్వడంపై పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ అధినేత చేసిన అభ్యర్థుల ప్రకటన, ఉమ్మడి నల్లగొండ జిల్లా లో బీఆర్ఎస్ పార్టీ బలానికి నిదర్శనం అన్నారు. తనకు మూడో సారి అవకాశం కల్పించినందుకు అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర మంత్రిగా ఎదగడంలో తనకు సహకరిస్తున్న ప్రతి ఒక్క బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా కేసీఆర్ ఖిల్లా అన్న మంత్రి, ఉమ్మడి నల్గొండ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ స్ఫూర్తిని కొనసాగిస్తామన్నారు. సూర్యాపేట ప్రజలు ఆశీర్వదిస్తే నియోజకవర్గాన్ని నందనవనంగా తీర్చిదిద్దడానికి కంకణ బద్ధుడనై పనిచేస్తానన్నారు. రాజకీయాల్లో టికెట్లు ఆశించడం తప్పు కాదన్న మంత్రి టికెట్ రానివారు నిరాశపడవద్దని అన్నారు. వచ్చిన వారు కూడా తమ సహచర నేతలను కలుపుకొని పనిచేసి పార్టీ , నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. రైతాంగం ప్రధానంగా ఉన్న నల్గొండ జిల్లాలో వ్యవసాయ అభివృద్ధి కోసం కేసీఆర్ తీసుకున్న చర్యలు మిషన్ కాకతీయ నుండి మొదలై నీటి పారుదల రంగంలో తీసుకున్న అనేక కారక్రమాలు, రైతు బంధు, రైతు బీమా,24 గంటల కరెంట్, కృష్ణ, గోదావరి జలాలను తెచ్చి నల్లగొండ జిల్లాను సస్యశ్యామలం చేశామన్నారు. రైతాంగం విషయంలో రాష్ట్రంలో అత్యధికంగా లాభపడింది ఉమ్మడి నల్గొండ జిల్లా రైతులే అన్నారు. రైతాంగం అంతా కేసీఆర్ పాలన పట్ల విశ్వాసంగా ఉన్నారని తెలిపారు. ముఖ్యమంత్రి నాపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటానని మంత్రి జగదీష్ రెడ్డి తెలిపారు.

**సూర్యాపేట లో సంబరాలు**

మూడోసారి సూర్యాపేట స్థానం నుంచి మంత్రి జగదీశ్ రెడ్డి ని సీఎం కేసీఆర్ అభ్యర్థిగా ప్రకటించడంతో సూర్యాపేట నియోజకవర్గ వ్యాప్తంగా సంబరాలు అంబరాన్ని అంటాయి. తమకు అభివృద్ధిని పరిచయం చేసిన జగదీశ్ రెడ్డి మూడోసారి పోటీ చేస్తున్నారని విషయం తెలిసిన వెంటనే బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు సంబరాలు జరుపుకున్నారు. స్వీట్లు పంచుతూ, బాణా సంచా కాలుస్తూ తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ముఖ్యంగా మహిళ నాయకులు డాన్సులు వేస్తూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సూర్యాపేట పట్టణంలోని తెలంగాణ తల్లి బొమ్మ వద్ద సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. సూర్యాపేటలో శాంతి భద్రతలు నెలకొల్పి, ప్రపంచ సాయి పట్టణంగా తీర్చిదిద్దుతున్న జగదీష్ అన్నను మూడోసారి గెలిపించుకుంటామని వాగ్దానం చేశారు.



# రేషన్ షాపుల్లో నిత్యావసర వస్తువులు ఇవ్వాలి

**మిర్యాలగూడ, విశాల భారతి :** రేషన్ దుకాణాలలో అన్ని రకాల నిత్యవసర వస్తువులను ప్రభుత్వం అందించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా పంపిణీ వ్యవస్థలో అన్ని రకాల నిత్యవసర వస్తువులు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంటుందన్నారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో కేవలం బియ్యం మాత్రమే ఇస్తున్నారని దీనివల్ల పేద ప్రజలు బయట మార్కెట్లో నిత్యవసర వస్తువులు కొనుగోలు చేయలేక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరగడం వల్ల సామాన్య ప్రజలు బతకలేని పరిస్థితి నెలకొందని చెప్పారు. ప్రతి కుటుంబానికి అవసరమైన నిత్యవసర వస్తువులను రేషన్ దుకాణాల ద్వారా సబ్సిడీపై అందించి పేద ప్రజలను ఆదుకోవాలని కోరారు. కేరళ రాష్ట్రంలో అన్ని రకాల నిత్యవసర వస్తువులు పేద ప్రజలకు సబ్సిడీపై అందిస్తుందని, అక్కడ మాదిరిగానే తెలంగాణలో కూడా అన్ని రకాల నిత్యవసర వస్తువులు అందించాలని కోరారు. రేషన్ డీలర్లకు కమిషన్ పద్ధతిన కాకుండా నెలవారి వేతనం కనీసం 30వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలు రేషన్ డీలర్లకు వర్తింపచేయాలని కోరారు. దీని ద్వారా పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు బంటు రామారావు, ధీరావత్ రవి నాయక్, ఎండి పాషా, కే. లింగయ్య, కాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పలహారం బండి ఊరేగింపు



**భువనగిరి టౌన్, విశాల భారతి :** భువనగిరి పట్టణంలోని స్థానిక హనుమాన్ వాడ లో తుమ్మల వినోద్ ముదిరాజ్ నిర్వహిచిన పలహారం బండి ఉరేగింపులో కాంగ్రెస్ పార్టీ భువనగిరి నియోజకవర్గం ఇంచార్జి పంజాల రామాంజనేయులు గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం హనుమాన్ వాడలో జరిగే ఫలహారం బండి అంగరంగ వైభవంగా ఊరేగింపు చేయడం చాలా సంతోషకరమని అన్నారు . ఆ తల్లి దీవెనలతో భువనగిరి నియోజవర్గం అందరూ పాడి పంటలు తో పచ్చగా సుఖంగా సంతోషాలతో ఆనందంగా ఉండాలని ఆ తల్లిని వేడుకున్నారు.

# సూర్య తండాలో ఘనంగా తీజ్‌పండుగ



**తుంగతుర్తి , విశాల భారతి :** తుంగతుర్తి మండలం సూర్య తండాలో బంజారాలు తీజ్ పండుగను వైభవంగా జరుపుకున్నారు. గ్రామంలోని ప్రజలు సర్పంచ్ లకావత్ యాకునాయక్ ఆధ్వర్యంలో ఘనంగా తొమ్మిది రోజుల పాటు తీజ్ ఉత్సవాలు నిర్వహించుకుని చివరి రోజు తీజ్ బుట్టలను ఆట పాటలతో ,గిరిజన నృత్యాలతో, గ్రామ చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూరమ్మ రాంధాన్ నాయక్, వార్డు మెంబర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు మోహన్ లాల్ నాయక్, రమేష్, శ్రీను, వెంకన్న, నర్సింహా, సుర ,యాదగిరి, గ్రామ ప్రజలు,గిరిజన మహిళలు పాల్గొన్నారు.

# ప్రకృతిని, విద్యను ప్రేమించాలి

- **పల్లవి ఇంజినీరింగ్ కాలేజీలో హరితాహారం..**
- **సినీ నటుడు నోయల్.**



**నాగోల్,విశాల భారతి:** ప్రకృతిని, విద్యను ప్రేమిస్తూ జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని సినీ నటుడు నోయల్ ఆకాంక్షించారు.

నాగోల్ లోని పల్లవి ఇంజనీరింగ్ కాలేజ్ ఆవరణలో సోమవారం హరితహారం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సినీ నటుడు నోయల్, ఫిట్నెస్ ట్రైనర్ మోహన్ లాల్ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బాల్యం నుంచే మొక్కలు నాటే విధానాన్ని, మొక్కలు నాటడం వల్ల కలిగే లాభాలపైన విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ఫిట్నెస్ ట్రైలర్ మోహన్ లాల్ మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ఇంటికి ఒక మొక్కను నాటాలని కోరారు. ఆకాంక్షించారు. నటుడు నోయల్ మాట్లాడుతూ.. ప్రకృతిని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని తెలిపారు. మొక్కలు నాటడం మాత్రమే కాదు వాటిని సంరక్షించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులందరూ పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ హరితహారం కార్యక్రమంలో అతిథులుగా ఢిల్లీ పబ్లిక్ స్కూల్ పల్లవి గ్రూప్ ఆఫ్ స్కూల్ చైర్మన్ మల్కా కొమరయ్య హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. అలాగే కాలేజీ డైరెక్టర్ నవీన్, ప్రిన్సిపల్ డాక్టర్ బాలరాజ్, ఏవో శ్రీధర్, ప్లేస్మెంట్ డైరెక్టర్ డాక్టర్ గోవర్ధన్, అలాగే కాలేజీలోని వివిధ విభాగాల హెచ్.ఓ.డీలు తదితరులు పాల్గొన్నారు.



# పలువురికి గౌరవ డాక్టరేట్ ప్రధానం

**హైదరాబాద్,విశాల భారతి:** వివిధ రంగాల్లో ప్రజలకు సేవలు అందిస్తున్న సేవామూర్తులకు చెన్నారావు వెల్ఫేర్ సొసైటీ అండ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ వ్యవస్థాపక ప్రెసిడెంట్ చెన్నారావు అధ్యక్షతన సన్ రైస్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ప్రదానం కార్యక్రమం సోమవారం గోవాలోని రవీంద్ర భవన్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అవార్డ్స్ కమిటీ చైర్మన్ డాక్టర్ మోహన్ రావు హాజరై పలువురు సేవామూర్తులకు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు తృప్తినిస్తాయని ప్రతి ఒక్కరు సేవా భావాన్ని అలవర్చుకోవాలని సూచించారు. అంతకుముందు ఆలిండియా రిటైర్డ్ రైల్వే మెన్స్ ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీధర్, డిసి గాడ్ బోలె, వి సంకప్ప, అత్తర్ సింగ్, సెక్రటరీ ఎన్ ఆర్ సి రాజు, రాజేంద్ర పాల్, యాదవ రెడ్డి, బాబురావు, గంగాధర్ రావు, విజయవాడ డివిజన్ గోపాల్ నాయుడు, వీరన్న, కులకర్ణి, అనిల్ కుమార్ అరోరా, మురారి, బిఎస్ మూర్తి, ముత్తయ్య, ప్రభు చరణ్ వీరితో పాటు తెలంగాణ సీనియర్ సిటిజన్ కాన్ఫెడరేషన్ ప్రెసిడెంట్ రామచంద్రయ్య, ఆలిండియా సీనియర్ సిటిజన్ కాన్ఫెడరేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సగరం గీత, జోషి గోపాల చారి కి అవార్డ్స్ కమిటీ చైర్మన్ డాక్టర్ మోహన్ రావు ట్రస్ట్ వ్యవస్థాపక ప్రెసిడెంట్ చెన్నారావు గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశారు.



# చిరువ్యాపారులను మింగేస్తున్న మాల్స్

**తుంగతుర్తి , విశాల భారతి :** ప్రస్తుతం మార్కెట్లో విచ్చలవిడిగా ఏర్పాటు అవుతున్న మాల్స్ తో గడిచిన 50 సంవత్సరాల నుండి జీవనోపాధి సాగిస్తున్న చిరు వ్యాపారస్తులకు జీవనం దారుణంగా మారిందని తుంగతుర్తి వస్త్ర సంఘం అధ్యక్షులు గూడూరు శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సూర్యాపేట పట్టణంలో నేడు 1 2 3 పోయి నాలుగవ మాల్ కూడా ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతునడం దారుణం. దీనితో వందల మంది చిరు వ్యాపారస్తులకు జీవనం సాగించే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కరోనా కష్ట కాలంలో ప్రాణాలు తెగించి ప్రజలకు సేవలు అందించింది చిరు వ్యాపారస్తులను గుర్తు చేశారు. తక్షణమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కేవలం హైదరాబాదు వంటి మహా నగరాలకే, మాల్స్ ను పరిమితం చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల పరిధిలోని వ్యాపార సంఘం సభ్యులు ఓరిగంటి శ్రీనివాస్ ఓరిగంటి సుభాష్ ఓరిగంటి అశోక్ పెండం శశి రఘు ఉమేష్ ఆడపు రామ్మూర్తి అంజయ్య సోమయ్య వెంకన్న సంజీవ ఇతరులు పాల్గొన్నారు.



# ప్రైమరీ హెల్త్ సెంటర్ భవన నిర్మాణానికి శంకుస్థాపన

**భువనగిరి టౌన్, విశాల భారతి :** భువనగిరి పట్టణం అర్బన్ కాలనీ లో రూ.1 కోటి 45 లక్షలతో నిర్మించబోయే ప్రైమరీ హెల్త్ సెంటర్ భవన నిర్మాణ పనులకు స్థానిక ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణం వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. హాస్పటల్లో 108 అంబులెన్స్ లో ప్రారంభించారు. పట్టణంలోని చెరువు కట్ట పునరుద్ధరణ , సుందరీకరణ పనులకు, పట్టణం లోని పెద్ద చెరువుకు రూ. 9.70 కోట్ల హెచ్ఎండిఏ నిధుల ద్వారా శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. మార్కెట్ చైర్మన్ ఎడ్ల రాజేందర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అమరేందర్, పీఏసీఎస్ చైర్మన్ నోముల పరమేశ్వర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు , వైస్ చైర్మన్ చింతల కృష్ణయ్య , జడ్పిటిసి బీరు మల్లయ్య ఎంపీపీ నరాల నిర్మల వైస్ ఎంపీపీ ఏనుగు సంజీవరెడ్డి, మండల అధ్యక్షుడు జనగాం పాండు, మాజీ పిఎస్ఎ చైర్మన్ బలుగూరి మగుసూదన్ రెడ్డి సురపల్లి రమేష్ ,జక్క రాఘవేందర్ రెడ్డి రాకల శ్రీనివాస్, సర్పంచులు చిన్నం పాండు మల్లికార్జున్ మకోలు సత్తయ్య ,గణేష్, కౌన్సిలర్లు పట్టణ అధ్యక్షుడు ఆంబోతుల కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# దివ్యాంగుల బందు పథకాన్ని ప్రవేశపెట్టాలి

**డెవలప్మెంట్ సొసైటీ ఫర్ ది డేఫ్**

**హైదరాబాద్,విశాల భారతి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు దివ్యాంగుల బంధు పథకాన్ని ప్రవేశపెట్టాలని డెవలప్మెంట్ సొసైటీ ఫర్ ది డేఫ్ డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం బంధు పథకంతో పాటు నిరుద్యోగ దివ్యాంగులకు నిరుద్యోగ భృతి, బ్యాక్లాగ్ ఉద్యోగుల భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ ఆధ్వర్యంలో చలో సెక్రటేరియట్ చేపట్టింది. దీనితో పోలీసులు వారిని అరెస్టు చేసి గోషామాల్ కు తరలించారు. అనంతరం నల్లకుంటలో అధ్యక్ష కార్యదర్శులు వల్లభనేని ప్రసాద్,వి భారతి మాట్లాడుతూ సెక్రటేరియట్ కు వెళ్లి చీఫ్ సెక్రటరీ ని కలిసి తమ బాధలు చెప్పుకుందామని అనుకుంటే హౌస్ అరెస్టు చేశారని, మరి కొంతమందిని సెక్రటేరియట్ వద్దా అడ్డుకొని గోషామాల్ కు తరలించారని చెప్పారు. ప్రభుత్వం దివ్యాంగుల సమస్యలను పరిష్కరించాలని, అన్ని ప్రభుత్వ శాఖలో నాలుగు శాతం రిజర్వేషన్లు, ప్రభుత్వంలో కాంట్రాక్టు ఉద్యోగాలను భర్తీ చేయాలని కోరారు. పెరిగిన ధరలకు అనుగుణంగా దివ్యాంగులకు ఆసరా పింఛన్లు పదివేలకు పెంచాలని, నిరుద్యోగ దివ్యాంగులకు స్వయం ఉపాధి కోసం ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సాయం చేయాలని డిమాండ్ చేశారు. బోగస్ వికలాంగుల సర్టిఫికెట్లు ద్వారా ఉద్యోగాలు పొందిన వారిని గుర్తించి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, దివ్యాంగుల పరిరక్షణ చట్టం 2016 సెక్షన్ 92 పై పూర్తిగా అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్‌గౌడ్ తో పాటు దివ్యాంగులు భారీ గా పాల్గొన్నారు.





# మంచితనానికి మరో అవకాశం

- **ఎమ్మెల్యే చిన్నయ్య ని భారి మెజారిటీతో గెలిపించుకుంటాం**
- **చైర్మెన్,జక్కుల శ్వేతా**

మంచిర్యాల,విశాలభారతి: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సి.ఎం కే.సి.ఆర్ ప్రగతి భవన్ లో ప్రవేశ పెట్టిన ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాలో భాగంగా బెల్లంపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య కు ముచ్చటగా మూడో సారిగా బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన శుభ సందర్భంలో బెల్లంపల్లి నియోజకవర్గం నాయకలు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో, కాంటా ఏరియాలో బాణాసంచా కాల్చి సంబురాలు జరుపుకున్నారు. నియోజకవర్గం అధికార ప్రతినిధి కొమ్మర లక్ష్మణ్,నాయకులు మాట్లాడుతూ మొట్టమొదటి లిస్ట్ దుర్గం చిన్నయ్య రావడం చాలా ఆనందంగా వుంది అన్నారు.ఎమ్మెల్యే పైన లేని పోని ఆరోపణలు చేసిన వారికి ఒక ఆడపిల్లను అడ్డు పెట్టుకోని ఒక వాట్సప్ గ్రూప్ ఎమ్మెల్యే కి టికేట్ రాదు అపోహను ప్రజల్లో దుష్ప్రచారం చేసారని ఇకనైనా బుద్ధి మార్చుకోని ఎమ్మెల్యే చేసే అభివృద్ధి తొడ్పడాలని ఎమ్మెల్యేఎప్పుడూ ప్రజల్లో వుంటు కష్టాలను తీరుస్తు అండగా వుంటు మూడో సారి కూడా ఎమ్మెల్యే టకేట్ ఇచ్చినందుకు భారి మెజారిటీతో గెలిపించుకుంటామని అన్నారు. ప్రజలు కూడా ఆలోచించి అభివృద్ధి ఎటువైపు వుందో చూసి చెప్పుడు మాటలు విని మోస పోవద్దని అన్నారు.ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే సతీమణి జయతార, మున్సిపల్ చైర్మెన్ జక్కుల శ్వేతా ,వైస్ చైర్మెన్ సుదర్శన్,నియోజకవర్గం అధికార ప్రతినిధి కొమ్మెర లక్ష్మణ్, కౌన్సిలర్ గెల్లి రాయలింగ్,పట్టణ అధికార ప్రతినిధి కాసర్లయాదగిరి,కుంబాల రాజేష్, అలీ, చుంచు. వెంకటేష్ మద్దెల. గోపి,పైడిమల్ల. చంద్రశేఖర్ పట్టణ మున్సిపాలిటీ వార్డ్ కౌన్సిలర్లు ,కో అప్షన్ సభ్యులు , నాయకులు,బి.ఆర్.ఎస్,యువజన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తాటి చెట్టుపై నుండి జారి గీత కార్మికుడు మృతి



**ఆమనగల్లు,విశాలభారతి:** కడ్తాల్ మండలం సరికొండ గ్రామంలో సోమవారం ఉదయం గీత కార్మికుడు తాటి చెట్టు ఎక్కి కల్లు గీసే క్రమంలో ప్రమాదవశాత్తు చెట్టు పైనుండి కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం...

సరికొండ గ్రామానికి చెందిన కొప్పుల అబ్బయ్య(48)అనే గీత కార్మికుడు కులవృత్తిలో భాగంగా తాటిచెట్టు పై ఎక్కి కల్లు గీసే క్రమంలో ప్రమాదవశాత్తు జారి కింద పడిపోవడంతో అబ్బయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, కూతురు కుమారుడు ఉన్నారు. విషయము తెలుసుకున్న గౌడ సంఘము నాయకులు మృతుని పరామర్శించి బాధిత కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తాలూకా గౌడ సంఘం అధ్యక్షులు అల్లాజీ, వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు మల్లేష్, గ్రామ సర్పంచ్ నర్సింహా, ఎంపీటీసీ రాములు వర్కింగ్ ప్రెసిడెంట్ గణేష్, ఉపాధ్యక్షులు లింగం, నాయకులు శ్రీశైలం, లాల్ కోట తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభిమానం గల జైపాల్ యాదవ్ కే అధిష్టానం జై

- కల్వకుర్తి బిఆర్ఎస్ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్
- మరోమారు గులాబి జెండా ఎగరడం ఖాయం
- సంబరాల్లో బిఆర్ఎస్ నాయకులు





**ఆమనగల్లు,విశాలభారతి:** కల్వకుర్తి బిఆర్ఎస్ టికెట్ ఎమ్మెల్యే జి. జైపాల్ యాదవ్ కే వరించింది.కల్వకుర్తి బిఆర్ఎస్ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పేరును ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రకటించారు.బీసీ సామాజిక వర్గానికి చెందిన బలమైన నేత కావడంతో,గత పది రోజుల నుండి నియోజకవర్గంలో కల్వకుర్తి టికెట్ ప్రస్తుత ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఎమ్మెల్సీ నారాయణరెడ్డి మధ్య తీవ్ర పోటీ నెలకొందని, అధిష్టానము టికెట్ విషయంలో తర్జనభజన పడుతుందని విస్తృతంగా ప్రచారం జరిగింది.కానీ ఆ సందిగ్ధతకు ముఖ్యమంత్రి ప్రకటనతో తెరపడింది. గత పది రోజులుగా కల్వకుర్తి నియోజకవర్గం లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. సోషల్ మీడియా వేదికగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి వర్గం.. ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ వర్గీయులు టికెట్ మాకంటే మాకే అని చర్చకు తెర లేపారు. తీరా ముఖ్యమంత్రి కేసీఆర్ కు జైపాల్ యాదవ్ ఎంత ఇష్టమో వేరేగా
చెప్పనక్కర్లేదు. ఉద్యమం మొదటి రోజుల నుండి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ తో ఆయనకు ఉన్న అనుబంధం గొప్పదని కార్యకర్తలు అంటున్నారు. మరోసారి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పై విశ్వాసం ఉంచి రెండవ సారి టికెట్టును కేటాయించడం విశేషం. కల్వకుర్తి అసెంబ్లీలో తిరుగులేని నేతగా అవతరించిన జైపాల్ యాదవ్ సైన్యానికి" పూర్తి మద్దతు ప్రకటించారు. టికెట్ల జాబితాలో కల్వకుర్తి ఎమ్మెల్యే పేరును ఖరారు చేస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. ఎమ్మెల్యే జైపాల్ కె టికెట్ వరించడంతో నియోజక వర్గంలో గులాబీ శ్రేణులు ఆనందోత్సవాలు జరుపుకుంటున్నారు. నియోజక వర్గ సమీకరణాల నేపథ్యంలో బీసీ సామాజిక వర్గానికి చెందిన జైపాల్ యాదవ్ కు గెలుపు అవకాశాలు ఉన్నాయని భావించిన ముఖ్యమంత్రి మొదటి విడత లోనే పేరును ఖరారు చేశారు. ఇదే టికెట్ ఆశించి భంగపడిన ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి టికెట్టు కోసం కసరత్తు చేశారు. అధిష్టానం పై ఆయన భరోసా పెట్టుకున్నారు. టికెట్ ఎట్టి పరిస్థితుల్లో 100% తనకే వస్తుందని సంకేతాలను ప్రజలకు. ఆయన వర్గీయులకు చేరవేశారు.అయినప్పటికీ అధినాయకుడు మాత్రం జైపాలుడికే పూర్తి ఆశీస్సులు అందజేశారు. నాలుగవ సారి ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు అవకాశం దక్కించుకున్న నాయకుడిగా జైపాల్ యాదవ్ ముందుకు సాగుతున్నారు. ఇదే మాదిరిగా గతంలో కాంగ్రెస్పార్టీలో మాజీ కేంద్ర మంత్రి దివంగత సూదిని జైపాల్ రెడ్డి ఈ నియోజక వర్గంలో తనదైన శైలిలో చెరగని ముద్ర వేశారు. ఇప్పుడు జైపాల్ యాదవ్ కూడా ఆయన రికార్డును బ్రేక్ చేస్తారా లేదా వేచి చూడాల్సిందే. ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి వర్గం జైపాల్ యాదవ్ కు సహకరించేనా. ఈ విషయం ఇలా ఉంటే కల్వకుర్తి నియోజకవర్గం లోని బిఆర్ఎస్పార్టీలో రెండు వర్గాలు గ్రూపులుగా ఏర్పడి ఎవరికి వారే యమునా తీరే అనే చందంగా ఉంటున్నారు. టికెట్ ఆశించి బంగపడ్డ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి వర్గం బిఆర్ఎస్ టికెట్ దక్కించుకున్న జైపాల్ యాదవ్ కు సహకరిస్తుందా..! లేదా అనే ప్రశ్న జైపాల్ యాదవ్ వర్గీయులకు అంతుపట్టడం లేదు.. ఈ విషయానికి కొస్తే రాష్ట్ర పార్టీ అధిష్టానం ఇద్దరి మధ్య సయోధ్య కుదిర్చినట్టు ఇరు వర్గాలకుకార్యకర్తలుచెందిన ఈ గుసగుసలాడుకుంటున్నారు. ఇటీవల తలకొండపల్లి మండలానికి చెందిన జడ్పిటిసి ఉప్పల వెంకటేష్గు ప్తా తన అనుచరులతో కలిసి కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ కండువా కప్పుకున్నారు. తలకొండపల్లి మండలానికి చెందిన ఉప్పల వెంకటేష్, కసిరెడ్డి నారాయణరెడ్డి లా సొంత మండలం మండలంలో ఉన్న ఓటు బ్యాంకును టిఆర్ఎస్ పార్టీ తమ ఖాతాలో వేసుకున్నట్టేనని వేసుకున్నట్టేనని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఇక పోతే మిగిలిన మండలాలలో ప్రభుత్వ పథకాలు మంచి క్యాడర్ ఉన్న నాయకులు ఉండడంతో గెలుపు సునాయసమేనని పలువురు చర్చించుకుంటున్నారు. టికెట్ లభించక ముందు కసిరెడ్డి నారాయణరెడ్డి వర్గంగా ముద్రపడ్డ పలువురు ముఖ్య నేతలు సీక్రెట్ గా సమావేశమై ఎమ్మెల్సీ నారాయణరెడ్డి లేదా వేరే వ్యక్తికి టికెట్ ఇవ్వాలని అధిష్టానాన్ని కోరుతామని చర్చించుకున్నారు.
ఒకవేళ అధిష్టానం ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఎమ్మెల్సీ నారాయణరెడ్డి లను బుజ్జగించి టిఆర్ఎస్ టికెట్ ఖరారు చేసినట్లు మరొక వాదన వినిపిస్తుంది.. ఇక పోతే టికెట్ ఖరారైన రోజు నుంచి వీరిద్దరూ కలిసి నియోజకవర్గంలో పర్యటిస్తారా లేక ఎడమొహం పెడమోహం పెడతారా అనేది వేచి చూడాల్సింది. మాటలు కలుస్తున్నాయి కానీ మనసులు కలవడం లేదని పలువురు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. మునుముందు ఏం జరుగుతుందో వేచి చూడాల్సిందే... .మూడుసార్లు అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందడం నియోజకవర్గంలో బలమైన క్యాడర్ను కలిగి ఉండడం జైపాల్ యాదవ్ కు అనుకూలించాయి.
1954 ఆగస్టు 25న జన్మించిన జయపాల్ యాదవ్ 1981 నుండి 1995 వరకు కడ్తాల్ మండలం చెల్లంపల్లి సర్పంచ్ గా పనిచేశారు.1995లో తెలుగుదేశం పార్టీ నుండి తలకొండపల్లి జడ్పిటిసిగా ఎన్నికయ్యారు.అనంతరం 1997 నుండి 1999 వరకు బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా పనిచేశారు.1999 అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నుండి కల్వకుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా ఎన్నికై అసెంబ్లీలో అడుగు పెట్టారు. అనంతరం 2006లో వంగూరు జడ్పిటిసి గా పనిచేశారు. 2009లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి నుండి రెండవసారి అసెంబ్లీలో అడుగు పెట్టారు.2014లో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సమితి కండువా కప్పుకున్నారు.తెలంగాణ వచ్చిన తర్వాత జరిగిన మొట్టమొదటి అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర సమితి నుండి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అనంతరం 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కల్వకుర్తి నియోజకవర్గం నుండి టిఆర్ఎస్ నుండి పోటీ చేసి విజయం సాధించారు. నాలుగున్నర సంవత్సరాల కాలంలో నియోజకవర్గంలో బలమైన క్యాడర్ ను ఏర్పర్చుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు పొందిన ఓటర్లు,పార్టీ కార్యకర్తలు,అభిమానులు,ఎమ్మెల్యే అనుచరుల ఓటర్లతో నియోజకవర్గంలో మరో మారు బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని బిఆర్ఎస్ నాయకులు అంటున్నారు.



## యాదమ్మ కి నివాళులర్పించిన అంతటి పారిజాత నరసింహ

**చిట్యాల,విశాలభారతి:** చిట్యాల మండలం వెలిమినేడు గ్రామనికి చెందిన వరికుప్పల యాదమ్మ మరణించడం జరిగింది. సోమవారం రోజు యాదమ్మ సంతాప సభ కార్యక్రమంలో అంతటి పారిజాత నరసింహ గౌడ్ పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందచేసారు.ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కాటం సత్తయ్య గారు వార్డు సభ్యులు ఏనుగు పద్మారెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ల ఫోరం చైర్మన్ ఏనుగు రఘుమా రెడ్డి, ఆంజనేయ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ గోలి గణేష్ పాలసంగం డైరెక్టర్ లు మారగొని యాదయ్య, కర్నురి మల్లారెడ్డి, ఉంగరాల పటేల్, దేశబోయిన మల్లేష్, సురకంటి శంకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యను పరిష్కరించండి సారు..

- ఇంగ్లీష్ టీచర్ డిప్యూటేషన్ రద్దు చేయాలని వినతి
- అదనపు కలెక్టర్ కి ఫిర్యాదు చేసిన ఎస్ఎంసి చైర్మన్



**చిట్యాల,విశాలభారతి:** చిట్యాల పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నెలకొన్న సమస్యల పై జిల్లా అదనపు కలెక్టర్ కి పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ పోలేపల్లి సత్యనారాయణ ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం పాఠశాలలో నెలకొన్న సమస్యలని పరిష్కరించాలని అలాగే ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలి డిప్యూటేషన్ ని రద్దు చేయాలని కోరారు. ప్రస్తుతం పాఠశాలలో 255 మంది విద్యార్థులు ఉన్నారని, ఇంగ్లీష్ టీచర్ మంజులని వనిపాకలకు డిప్యూటేషన్ మీద బదిలీ ఉత్తర్వులు ఇచ్చారని పాఠశాలకు ఇంగ్లీష్ టీచర్ అవసరం ఉన్నందున డిప్యూటేషన్ ఉత్తర్వులను రద్దు చేయాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ని కోరారు. సమస్యను పరిష్కరిస్తానని అడిషనల్ కలెక్టర్ హామీ ఇచ్చినట్టు ఎస్ఎంసి చైర్మన్ తెలిపారు.

## తహసిల్దార్ సన్మానించిన యువజన నాయకులు



**చిట్యాల,విశాలభారతి:** చిట్యాల మండలంలోని తాసిల్దార్ కార్యాలయంలో నూతనంగా విచ్చేసిన ఎమ్మార్వో గుగులోతు దశరథ ని బిఆర్ఎస్ పార్టీ యువజన సంఘం ఆధ్వర్యంలో యూత్ మండల అధ్యక్షుడు తుమ్మల నాగరాజురెడ్డి అధ్వర్యంలో యువజన నాయకులు ఎమ్మార్వో నీ మర్యాదపూర్వకం గా కలిసి శాలువా కప్పి సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ మండలంలోని యూత్ "ఓటర్ హెల్ప్" అనే యాప్ ను డౌన్లోడ్ చేసుకొని మీ ఓటర్ కార్డుని సరి చూసుకోవచ్చు అని వివరించారు. యూత్ అన్ని రంగాల్లో ముందుండాలని తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చిత్రగంటి ప్రవీణ్, రైతు సంఘం అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి, శ్రీకాంత్, భరత్, వంశీ, నరేష్, రాజు, పాల్గొనడం జరిగింది.



## ఖబర్దార్ కుంభం అనిల్‌రెడ్డి..

- కోమటిరెడ్డి'ని విమర్శిస్తే ఊరుకోం..
- వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పాలె
- డీసీసీ ప్రెసిడెంట్ అండెం సంజీవ్‌రెడ్డి

**భువనగిరి టౌన్, విశాల భారతి :** 'కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెయినర్, భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోం.. ఖబర్దార్ కుంభం అనిల్‌రెడ్డి'అని యాదాద్రి భువనగిరి డీసీసీ ప్రెసిడెంట్ అండెం సంజీవ్‌రెడ్డి హెచ్చరించారు. సోమవారం స్థానిక నాయకులు జిట్టా మల్లారెడ్డితో కలిసి ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆదివారం బీఆర్ఎస్ నాయకుడు అనిల్‌కుమార్‌రెడ్డి భువనగిరిలో ప్రెస్‌మీట్ పెట్టి కోమటిరెడ్డి , కాంగ్రెస్ పార్టీపై చేసిన విమర్శలను ఆయన ఖండించారు. కాంగ్రెస్ పార్టీలోనే పుట్టిపెరిగి ఇప్పుడు పార్టీపైనే విమర్శలు చేయడం తల్లిపాలు తాగి రొమ్ము గుద్దినట్లేనన్నారు. తనకు కాంగ్రెస్ ఎమ్మెల్యే టికెట్ రాదేమో అన్న అపోహతో ముందే సీఎం కేసీఆర్ తో చేసుకున్న ఒప్పందంతో అనిల్‌కుమార్‌రెడ్డి పార్టీ మారారన్నారు. పథకం ప్రకారం కాంగ్రెస్ పార్టీని, నమ్ముకున్న క్యాడర్‌ను అయోమయంలో పడేసి తన దారి తను చూసుకోవడం దుర్మార్గమన్నారు. అయినా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలందరూ అధైర్య పడకుండా కాంగ్రెస్ పార్టీలోనే ఉంటే 'కుంభం' వారికి డబ్బు ప్రలోభపెడుతూ పార్టీ మారాలని ఫోన్ కాల్స్ చేస్తున్నారని ఆరోపించారు. కార్యకర్తలెవరూ వెళ్లకపోవడంతో ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి పై ఆయన వల్లే తానూ పార్టీ వీడి వెళ్లిపోయానని కొన్ని అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారన్నారు. ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి విమర్శించే స్థాయి అనిల్‌ది సంజీవ్ రెడ్డి హెచ్చరించారు. కనీసం వార్డు మెంబర్‌గా కూడా గెలువని అనిల్ కుమార్ రెడ్డి ని రెండు సార్లు డీసీసీ పదవిని ఇచ్చి ఒక్కసారి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. అయినా కృతజ్ఞత మరిచిన అనిల్ రెడ్డి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమన్నారు. ఇంకోసారి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని కానీ, కాంగ్రెస్ పార్టీ గురించి కానీ మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే బడుగు, బలహీనవర్గాల పార్టీ అని, తామంతా ఏకమై ఈసారి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి రాహుల్ గాంధీ గారిని ప్రధానమంత్రిని చేస్తామని సంజీవ్‌రెడ్డి అన్నారు. ఘర్ వాపసీ కార్యక్రమంలో భాగంగా కావాలంటే అనిల్‌రెడ్డి మళ్లీ పార్టీలో చేరొచ్చని సలహా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంజాల రామాంజనేయులు గౌడ్. పీసీసీ ప్రధాన కార్యదర్శి పొత్నాక్ ప్రమోద్ కుమార్, బర్రె జహంగీర్, పట్టణ ఉపాధ్యక్షుడు జిట్టా మల్లారెడ్డి, ఎస్కే మజార్ పాషా, గోదా శ్రీనివాస్, రాహుల్ గౌడ్, రఫీ, ఎలిమినేటి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.



## ప్రజల ఆశీర్వాదమే మళ్లీ టికెట్ ఇప్పించింది

- జన్మంతా 'కోదాడ'ప్రజలకు అంకితం
- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

**నడిగూడెం, విశాల భారతి :** కోదాడ నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదాలే మళ్లీ తనకు ఎమ్మెల్యేగా టికెట్ రావడానికి కారణమయ్యాయని కోదాడ అభివృద్ధి ప్రధాత, ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. సోమవారం సీఎం కెసిఆర్ ప్రకటించిన తొలి జాబితాలో కోదాడ నియోజక వర్గానికి తిరిగి ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కు టికెట్ ఖరారు చేశారు. ఈ సందర్భంగా స్పందించిన ఎమ్మెల్యే సోమవారం మీడియాతో మాట్లాడుతూ ఆనాడైనా ఈనాడైనా ప్రజలు చూపించిన ఆదరణాభిమానాలనే తనను ఈ స్థాయికి తీసుకొచ్చిందని, మరోసారి బిఆర్ఎస్ పార్టీ కోదాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం ఇచ్చి విజయదుంబికా ఎగరడానికి మీ అభిమానం ఎల్లప్పుడూ ఇలానే ఉండాలని అని ఆకాంక్షించారు. సీఎం కేసీఆర్ కు జన్మజన్మల కృతజ్ఞతుడై ఉంటాన్నారు. కోదాడ నియోజకవర్గ ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని మళ్లీ కల్పించినందుకు ఆయన కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల్లో భారీ మెజారిటీతో తనని గెలిపించి సీఎం కేసీఆర్ కు కానుకగా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కోదాడ నియోజకవర్గ ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటారని తెలిపారు. కాగా ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ టికెట్ ఖరారు కావడం పట్ల నడిగూడెం మండల ప్రజల్లో ఆనందోత్సవాలు వ్యక్తం అవుతున్నాయి. పెద్ద ఎత్తున మండల వ్యాప్తంగా సంబరాలు మిన్నంటాయి.

## అడ్డగూడూరు తహసీల్దార్‌కు సన్మానం



**అడ్డగూడూరు, విశాల భారతి :** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు నూతన తహశీల్దారుగా బాధ్యతలు స్వీకరించిన శేషగిరిరావును స్థానిక రిపోర్టర్లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అడ్డగూడూరు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ,విశాల భారతి విలేకరి మందుల నరసింహ, ఉపాధ్యక్షుడు నమస్తే హైదరాబాద్ విలేకరి బాలెంల పరశురాములు, కార్యదర్శి అక్షర లీడర్ దినపత్రిక విలేకరి నోముల ఉపేందర్, సహాయ కార్యదర్శి పృధ్వి విలేకరి నిర్మలా సందీప్, కోశాధికారి నీలగిరి విలేఖరి నరేష్ పాల్గొన్నారు.



## గద్దర్ సంస్మరణ సభ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

**సూర్యాపేట, విశాల భారతి :** ఈ నెల 22న మంగళవారం సాయంత్రం 5 గంటలకు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో జరిగే ప్రజా యుద్ధనౌక గద్దర్, సీనియర్ జర్నలిస్ట్ జహీర్ అలీ ఖాన్ ల సంస్మరణ సభను సక్సెస్ చేయాలని గద్దర్, జహీర్ అలీ ఖాన్ స్మారక కమిటీ అధ్యక్షుడు నారబోయిన వెంకట్ యాదవ్ పిలుపునిచ్చారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద గద్దర్, జహీర్ అలీ ఖాన్ సంస్మరణ సభ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గద్దర్, జహీర్ అలీ ఖాన్ స్మారక సభకు ప్రజలు, ప్రజాసంఘాలు, పార్టీ లు,మేధావులు, విద్యార్థి సంఘాలు, కవులు, కళాకారులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల,ప్రజాసంఘాల నాయకులు రేపాక లింగయ్య, మందారి డేవిడ్, చామకురీ నర్సయ్య, అబ్దుల్ కరీం, బుద్ధా సత్యనారాయణ, నాగరాజు, నాగయ్య, భాను ప్రసాద్, మాంద్ర మల్లయ్య, మట్టపల్లి సైదులు, రమా శంకర్, నాగయ్య, రాములు, మధు, గోపి, వాసు, గోపీనాథ్, బందన్ నాయక్, వీరబాబు, సింహాద్రి, భరత్ పాల్గొన్నారు.



## కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

**సూర్యాపేట, విశాల భారతి :** నేషనల్ హెల్త్ మిషన్ స్కీమ్ లో పనిచేయుచున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సర్వీసును క్రమబద్ధీకరించాలని కోరుతూ ఎన్ హెచ్ ఎం స్కీం లో వివిధ హోదాలో పనిచేయుచున్న సిబ్బంది సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా వైద్య శాఖ అధికారి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్షులు ఎం నరసింహ మాట్లాడుతూ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సర్వీసు క్రమ బద్ధీకరించడంతోపాటు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మెలో భాగంగా ధర్నా నిర్వహించినట్లు తెలిపారు. ఎన్ హెచ్ ఎం స్కీములో అతి తక్కువ జీతాలతో పని చేయుచున్నామని 510 జీవో కూడా సెప్టెంబర్ 2018 న వచ్చినప్పటికీ ప్రభుత్వం ఇంతవరకు వర్తింప చేయలేదన్నారు. జీవో నెంబర్ 720, 2021 డిసెంబర్ 16న వచ్చినప్పటికీ వేతనాల పెంపు కూడా వర్తింప చేయలేదని ప్రభుత్వం వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ ధర్నాలో నేషనల్ హెల్తి మిషన్స్ స్కీం లో పనిచేయుచున్న జిల్లా బ్లాక్ ప్రోగ్రాం మేనేజ్మెంట్ యూనిట్ స్టాఫ్, ఎన్ టి పి నందు పని చేయుచున్న ఎస్ టి ఎస్ ,ఎస్టిఎల్ఎస్ టీబీహెచ్వీ, డి పి ఎం డేటా ఎంట్రీ ఆపరేటర్స్, అకౌంటెంట్స్ బ్లాక్ లెవెల్ అకౌంటెంట్స్, కమ్యూనిటీ ఆర్గనైజర్స్ ,సపోర్టింగ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.



## శాలిగౌరారంలో బీఆర్ఎస్ సంబరాలు

**శాలిగౌరారం, విశాల భారతి:** శాలిగౌరారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ శ్రేణులు సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ తుంగతుర్తి నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థిగా మూడవసారి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ను ప్రకటించడం పట్ల అంబేద్కర్ చౌరస్తా వద్ద హర్ష వ్యక్తం చేస్తూ టపాకాయలు పేల్చి స్వీట్లను పంపిణీ చేసుకున్నారు. మూడవసారి తుంగతుర్తి ఎమ్మెల్యేగా గాదరి కిషోర్ కుమార్ గెలుపు ఖాయమని అన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాలే ఎమ్మెల్యేను గెలిపిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## సీఎంఆర్ షాపింగ్ మాల్ ప్రారంభం

**సందడి చేసిన సినీనటి మృణాల్ ఠాకూర్**

సూర్యాపేట , విశాల భారతి : వస్త్ర ప్రపంచంలో తనదైన ప్రత్యేకతను చాటుకొని 23వ షాపింగ్ మాల్ ను సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో మంత్రి జగదీశ్వర్ రెడ్డి, చైర్ పర్సన్ అన్నపూర్ణమ్మ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. సినీనటి సీతారాం ఫేం మృనాల్ ఠాకూర్ షాపింగ్ మాల్ లో అన్ని ఫ్లోర్లు కలియ తిరుగుతూ సందడి చేశారు. వినియోగదారులు కోరుకునే విధంగా వస్త్రాలు అన్ని రకాల డిజైన్లలో లభిస్తున్నాయని వేరే దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇక్కడే దొరుకుతున్నాయని , ప్రతివారికి సరసమైన ధరలలో వస్త్రాలు సిఎంఆర్ లో లభిస్తున్నాయని కుటుంబ సమేతంగా అందరూ విచ్చేసి తమకు నచ్చిన వస్త్రాలను కొనుగోలు చేయాలని అన్నారు. సీఎంఆర్ షాపింగ్ మాల్ దినదినాభివృద్ధి చెందాలని ఆమె కోరుకున్నారు. సి ఎం ఆర్ వ్యవస్థాపకులు వెంకటరమణ మాట్లాడుతూ అన్ని రకాల వేడుకలకి సిఎంఆర్ తగువిధంగా మోడల్స్ ను అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఎంఆర్ నిర్వాహకులు ఫణి, భాను, రమణమూర్తి, కౌన్సిలర్లు కొండపల్లి నిఖిల దిలీప్ రెడ్డి, జ్యోతి కరుణాకర్, గండూరి కృపాకర్ తదితరులు పాల్గొన్నారు.



# స్టేషన్ ఘన్‌పూర్ కడియం శ్రీహరికే..

**జనగాం పెండింగ్‌లో పెట్టిన కేసీఆర్**

**జనగామ, విశాల భారతి :** అందరూ ఊహించినట్టే స్టేషను ఘన్పూర్ సిట్టింగ్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యను తప్పించి ఆయన స్థానంలో కడియం శ్రీహరికి అవకాశం కల్పించారు. జనగామ టికెట్ వ్యూహాత్మకంగా పెండింగ్ లో పెట్టారు. దీంతో కేసీఆర్ ఎవరికిస్తారోనని చర్చ సాగుతోంది. స్టేషన్ కు కొత్త మాస్టారును నియమించారని ఆయన అనుచరులు, బీఆర్ ఎస్ శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నారు. పాలకుర్తికి మాత్రం యధా విధిగా ఎర్రబెల్లి దయాకర్ రావుకు దక్కింది. జనగామ జిల్లాలో జనగామ, పాలకుర్తి, స్టేషన్ ఘన్పూర్, నియోజకవర్గాలు ఉన్నాయి. గత ఎన్నికల్లో ఈ మూడు నియోజకవర్గాలను బీఆర్ఎస్ కైవాసం చేసుకుంది. ఈ దఫా ఎన్నికల్లో స్టేషన్ ఘన్పూర్, జనగామ నుంచి పలువురు టికెట్ల ఆశించారు. జనగామ నుంచి పోచంపల్లి శ్రీనివాసరెడ్డి టికెట్ ఆశించగా, చివరిలో పల్లా రాజేశ్వర్ రెడ్డి పేరు తెరమీదకు వచ్చింది. సిట్టింగ్ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి మధ్య పోటీ నెలకొనగా ఎవరికి టికెట్ ప్రకటించలేదు. దీంతో ఇద్దరిలో ఎవరికి టికెట్ దక్కుతుందో అన్న దానిపై చర్చ జరుగుతుంది. కాగా పై ఇద్దరి నాయకులు టికెట్ కు ఎవరు ప్రయత్నాలు వారు చేస్తున్నారు.

# పినపాకలో మూడోసారి బీఆర్ఎస్సే

- అన్ని రంగాల్లో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశా
- రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు



**మణుగూరు, విశాల భారతి :** వచ్చే ఎన్నికల్లో పినపాక నియోజకవర్గ బీఆర్ ఎస్ అభ్యర్థిగా అవకాశం కల్పించిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ , వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మండలంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో రేగా కాంతారావు , భద్రాచలం నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకటరావు తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాద్రి జిల్లా గడ్డపై గులాబీ జెండా ఎగరవేస్తామని ఆయన అన్నారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. విద్య, వైద్యం, విద్యుత్, వ్యవసాయం, ఉపాధి రంగాలలో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానన్నారు. ప్రతి మారుమూల గ్రామానికి సీసీ రోడ్లు బీటి రోడ్లు తీసుకువచ్చాన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేయాలని పార్టీ నేతలకు సూచించారు. పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి బాగోగులు తెలుసుకొని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికి వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నరసింహారావు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పాలకుర్తి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా 'ఎర్రబెల్లి'

**వరుసగా 8వ సారి బరిలోకి మంత్రి దయాకర్ రావు**

**పాలకుర్తి , విశాల భారతి :** బీఆర్ఎస్ అధినేత సీఎం కేసీఆర్ సోమవారం విడుదల చేసిన బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థుల ఫస్ట్ లిస్ట్ లో పాలకుర్తి నుంచి ఎర్రబెల్లి పేరు ప్రకటించారు. ఈ సందర్భంగా నియోకవర్గంలో కార్యకర్తలు సంబరాలు అంబరాన్నంటాయి. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు స్పందిస్తూ తనకు అవకాశం కల్పించిన సీఎం కేసీఆర్ , పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు.



# రామన్నపేటలో బీఆర్ఎస్ సంబరాలు

**'చిరుమర్తి'ని గెలిపించుకుంటామని ధీమా**

**రామన్నపేట, విశాల భారతి :** బీఆర్ఎస్ పార్టీ హైకమాండ్ నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా చిరుమర్తి లింగయ్య పేరు ప్రకటించిన సందర్భంగా రామన్నపేట మండల కేంద్రంలో బీఆర్ ఎస్ లీడర్లు సంబరాలు చేసుకున్నారు. పార్టీ మండల అధ్యక్షుడు మందడి ఉదయ రెడ్డి ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి స్వీట్లు పంచుకున్నారు. అదే విధంగా కార్యకర్తలు ఐక్యమత్యంతో పనిచేసి మరోసారి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యని గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్ బీఆర్ఎస్ మండల కార్యదర్శి పోషబోయిన మల్లేశం, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పోతరాజు సాయి, సర్పంచులు ఉప్పు ప్రకాశ్ , ఎంపీటీసీలు దోమల సతీష్, గొరిగె, నరసింహ , ఎండీ అమీర్, నాయకులు కన్నెబోయిన బలరాం, బందెల రాములు, పున్న వెంకటేశం, పొడిచేడు కిషన్, బొక్క పురుషోత్తం రెడ్డి, రామిని రమేశ్ , జాడ సంతోష్, ఎండీ ఇనాయత్, రామ్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# సెకండ్ ఏఎన్ఎంలను పర్మినెంట్ చేయాలి

**మణుగూరు, విశాల భారతి :** సెకండ్ ఏఎన్ఎం లను వెంటనే పర్మినెంట్ చేయాలని, ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ రద్దు చేయాలని కోరుతూ సోమవారం మణుగూరులో సెకండ్ ఏఎన్ఎంలు ఆందోళనకు దిగారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట చేస్తున్న దీక్షా శిబిరం నుంచి ప్రదర్శనగా అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ సెంటర్లో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యుడు ఆర్ లక్ష్మీనారాయణ పాల్గొని మాట్లాడుతూ సెకండ్ ఏఎన్ఎం లో గత ,18 ఏండ్లు గా హెల్త్ ఎమర్జెన్సీలో పనిచేస్తూ ప్రభుత్వం చెప్పిన అన్ని రకాల పనులు కొనసాగిస్తూ వస్తున్న ఏఎన్ఎం లను పర్మినెంట్ చేయకుండా కొత్త నోటిఫికేషన్ ఇవ్వడం సరికాదన్నారు. గతంలో రాష్ట్ర ఆవిర్భావం జరిగితే ఏఎన్ఎం లను పర్మినెంట్ చేస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సెకండ్ ఏఎన్ఎం లకు గతంలో 20 శాతం వెయిటేజ్ ఉండేదని ఇప్పుడు జరుగుతున్న ఆందోళనతో ప్రభుత్వం పది కలిపి, 30శాతం వెయిటేజ్ అవకాశం కల్పిస్తామని చెబుతోందన్నారు. మిగిలిన పరీక్ష రాయాలంటూ అధికారులు ప్రకటించడం సరైంది కాదన్నారు. ప్రభుత్వం వీరిని పర్మినెంట్ చేయాలని , నోటిఫికేషన్నురద్దు చేయాలని డిమాండ్ చేశారు. పేద ప్రజలకు సేవలందిస్తున్న ఏఎన్ఎం లను వారి సేవలను గుర్తించుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఎస్కే సర్వర్ , మంగి వీరయ్య , రాము సెకండ్ ఏఎన్ఎంలు ఇందిరా , సుమలత, సంధ్య, ఈశ్వర రాణి , సుజాత, శాంతకుమారి , పార్వతి ,రాధా తదితరులు పాల్గొన్నారు.



# స్వీపర్లకు వేతనాలు పెంచాలి

**మఠంపల్లి, విశాల భారతి :** సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలో పనిచేస్తున్న స్వీపర్లకు మూడేండ్లుగా వేతనాలు సరిగా ఇవ్వకపోగా, వెయ్యి రూపాయలు ఇస్తున్నారని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శీను అన్నారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ 40 ఏండ్ల నుంచి స్కూల్ లో పనిచేస్తున్న స్వీపర్ల ను ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. 2020 నుంచి ఇప్పటి వరకు ఎలాంటి జీతాలు ఇవ్వడం లేదన్నారు. సిబ్బంది మాట్లాడుతూ తాము కంటిన్యూగా పనిచేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబాల ఆర్థిక పరిస్థితులు ఇబ్బందిగా మారాయన్నారు. ఇప్పటికైనా స్వీపర్లకు రూ. 10, 600 జీతం ఇవ్వాలని శ్రీను డిమాండ్ చేశారు. సీఐటీయూ మండల కన్వీనర్ సయ్యద్ రన్ మియా, స్వీపర్ల మండల అధ్యక్షురాలు కుమారి, మండల కార్యదర్శి లాల్ సాహెబ్, కోటి, భవాని, రేడియా, సాలమ్మ,యశోద, మీరాభి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# భద్రాచలం బీఆర్ఎస్ అభ్యర్థి 'తెల్లం'

**వీడిన ఉత్కంఠ,**
**పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం**

**భద్రాచలం, విశాల భారతి :** బిఆర్ఎస్ నుంచి భద్రాచలం అసెంబ్లీ టికెట్ ఎవరిని వరిస్తోందనని నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. బీఆర్ఎస్ బాస్ కేసీఆర్ తెల్లం వెంకట్రావు ఖరారు చేస్తున్నట్టు ప్రకటించారు. దీంతో పార్టీ శ్రేణులు కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తెల్లం వెంకటరావు మాట్లాడుతూ... ఈ సారి అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా సీటు ఖరారు చేసిన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సారి ఎన్నికల్లో పార్టీ శ్రేణులు శక్తి వంచన లేకుండా కష్టపడాలని భద్రాచలం అసెంబ్లీ స్థానంలో గులాబీ జెండా ఎగరవేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీ బి ఆర్ ఎస్ అని, భద్రాచలం అసెంబ్లీ ఎమ్మెల్యే కూడా అధికార పార్టీ ఎమ్మెల్యే అయితేనే భద్రాచలం అభివృద్ధి చెందుతుందని నియోజకవర్గ ప్రజలకు విన్నవించారు. భద్రాచలం సమస్యలను కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లాలని, పరిష్కారం చేస్తానని మాటిచ్చారని ఆయన తెలిపారు. ఈ సారి ఎన్నికల్లో గులాబీ జెండాను ఎగరవేస్తేనే భద్రాచలం అభివృద్ధి సాధ్యపడుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ లీడర్లు తెల్లం వెంకట్రావు ఎమ్మెల్యే అభ్యర్థిగా ఖరారైన సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు.



# అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు హామీ ఏమైంది సారూ..

**భద్రాచలం, విశాల భారతి :** రెండేండ్ల కింద భద్రాచలం పట్టణంలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తానని భద్రాచలం ఎమ్మెల్యే వీరయ్య ఇచ్చిన హామీ ఏమైందని అంబేద్కర్ విగ్రహ సాధన కమిటీ కన్వీనర్ పూనెం వీరభద్రం ప్రశ్నించారు. స్థానిక పాత మార్కెట్ సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహ సాధన కమిటీ సమావేశంలో వీరభద్రం మాట్లాడుతూ రెండేండ్ల కింద నాటి ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ ప్రభుత్వం ద్వారా భద్రాచలం పట్టణంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్న సందర్భంలో కొంతమంది ఎమ్మెల్యే అనుచరులు భద్రాచలం పట్టణంలో అంబేద్కర్ విగ్రహం తానే ఏర్పాటు చేస్తానని ఎమ్మెల్యే ద్వారా హామీ ఇప్పించారు. రెండేండ్లు పూర్తయినా.. ఇంతవరకు అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు విషయంలో ఎటువంటి ముందడుగు పడలేదన్నారు. అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు హామీని ఎమ్మెల్యే మర్చిపోయారా? అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు విషయంలో చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈనెల 27న భద్రాచలం పట్టణంలో జరిగిన గిరిజన అభ్యుదయ భవనంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు విషయంలో అన్ని వర్గాల ప్రజలతో సమావేశం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో భద్రాచలం ఆదివాసీ సమితి అధ్యక్షులు పూనేం కృష్ణదొర, పూనేం నాగేశ్వరరావు, దళిత సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ముద్దా పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఓర్వ లేక బీఎస్పీ దిమ్మె తొలగింపు

**మోతె , విశాల భారతి :** గ్రామాల్లో రోజు రోజుకు బీఎస్పీ పార్టీ బలోపేతం కావడాన్ని చూసి ఓర్చు కోలేక బీఎస్పీ పార్టీ దిమ్మెలు కూలగొడుతున్నారని బీఎస్పీ మండల ఇన్‌చార్జి కాంపాటి వీరాస్వామి అన్నారు. సోమవారం మండల పరిధిలోని సిరికొండ గ్రామంలో కూల్చిన జెండా దిమ్మెను పరిశీలించిన అనంతరం , బీఎస్పీ పార్టీ అధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం మండల ఇన్‌చార్జి కాంపాటి వీరాస్వామి మాట్లాడుతూ అధికార పార్టీ అండతో గ్రామాలలో అసాంఘిక చర్యలు చేస్తున్నారని వెంటనే చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిందితులపై పోలీసులు కేసు నమోదు చేయాలని కోరారు. ఇక నైన బహుజనులు ఏకం కావాలని రాబోయే ఎన్నికల్లో బహుజన రాజ్యం రాక ఇదే నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమం లో మహిళ జిల్లా కన్వీనర్ వెంపటి నాగమణి ,కోదాడ నియోజక వర్గ మహిళ కార్యదర్శి చిన్నం ఇర్మియా, ఏపూరు సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయ రక్షక దుస్తుల పై అవగాహన

**గరిడేపల్లి, విశాల భారతి :** గ్రామీణ ప్రజలకు వ్యవసాయ రక్షక దుస్తుల మీద హైదరాబాద్ కి చెందిన సామాజిక విజ్ఞాన కళాశాల విద్యార్థులు అవగాహన కల్పించారు. సోమవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గడ్డిపల్లి గ్రామంలో గ్రామ పంచాయితీ కార్యాలయంలో హైదరాబాద్, సామాజిక విజ్ఞాన కళాశాల ఫైనల్ ఇయర్ విద్యార్థులు గ్రామీణ ప్రజలకు వ్యవసాయ రక్షక దుస్తుల మీద ప్రదర్శన చేశారు. గ్రామీణ ప్రజలకు ఎరువు వేసేటప్పుడు ఎలాంటి దుస్తులు వేసుకోవాలి, ఆ దుస్తులు శరీరాన్ని ఎలా కాపాడుతాయి అని వివరించారు. తలకి పాత టవలు,గుడ్డ గాని సాగేగుణం కట్టుకోవాలి,మరియు చెమట పీల్చే తత్వం పటుత్వం గల నిట్టేడు బ్లౌజులు చేతులకి వేసుకోవాలి,మస్క్ ధరించాలి. కాళ్ళకి చెప్పులు లేదా బూట్లు ధరించాలని వీటి వల్ల శరీరానికి నష్టం జరగకుండ ఉంటుంది అని వివరించారు .ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు శ్వేత, సింధుజ, అక్షిత, నోద్పున, మదులత, పుష్ప,స్నేహ,హర్మిత, గ్రామీణ ప్రజలు దుర్గమ్మ,రేణుక,పద్మ, సుక్కమ్మ, మహేష్,రాజు, నాగేష్, శ్రీను, సైదమ్మ మరియు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ కోదాడ అభ్యర్థిగా 'బొల్లం'

**పార్టీ నియోజకవర్గ లీడర్ల హర్షం**

**కోదాడ, విశాల భారతి :** రాష్ట్రంలో త్వరలో జరగనున్న శాసనసభ ఎన్నికల్లో కోదాడ నియోజకవర్గం నుండి టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా సీఎం కేసీఆర్ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్‌కు రెండోసారి అవకాశమిచ్చారు. ఈ సందర్భంగా కూచిపూడి బీఆర్ ఎస్ నాయకుడు, ఎంపీటీసీ శంకర శెట్టి కోటేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. కూచిపూడి గ్రామంలో మిఠాయిలు పంపిణీ చేసి పటాకులు కాల్చి సంబరాలు నిర్వహించారు. రెండవసారి ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అత్యధిక మెజారిటీతో గెలవడం ఖాయం అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ముచ్చటగా మూడవసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి తెలంగాణ ప్రజలకు సేవలు అందిస్తారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు షేక్ అబ్దుల్ నభి, మాజీ సర్పంచ్ బాబూరావు, బి ఆర్ ఎస్ నాయకులు శెట్టి నాంచారయ్య, మిరియాల రామారావు, సైదులు, దశరథ, నన్నే సాహెబ్, బాబు, చంద్రయ్య, మీరా, మస్తాన్, సైదా, రంగారావు, రాముడు తదితరులు పాల్గొన్నారు.




# భువనగిరి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వండి

- ఎన్నో ఏండ్లుగా పార్టీకి చేస్తున్న సేవలను గుర్తించండి..
- కాంగ్రెస్ సీనియర్ నేత పంజాల రామాంజనేయులు గౌడ్

**యాదాద్రి భువనగిరి, విశాల భారతి :** కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎంతో నిబద్ధతతో దశాబ్దాలుగా పనిచేస్తున్నానని భువనగిరి టికెట్ తనకే ఇవ్వాలని కాంగ్రెస్ సీనియర్ నేత పంజాల రామాంజనేయులు గౌడ్ పీసీసీ సభ్యులను కోరారు. సోమవారం భువనగిరి నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల లీడర్లతో కలిసి హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌కు వెళ్లి భువనగిరి ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని దరఖాస్తు పెట్టుకున్నారు. దరఖాస్తు డీడీ ద్వారా 50,000 ఎన్నికల కమిటీకి అందజేశారు. ఆయన వెంట పీసీసీ ప్రధాన కార్యదర్శి ప్రమోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, మాజీ మండల అధ్యక్షుడు ఫోటోల శ్యామ్ గౌడ్, బ్లాక్ అధ్యక్షుడు తడక వెంకటేశం, మాజీ సర్పంచ్ సుర్వి వేణు గౌడ్, కౌన్సిలర్ ఇరపాక నరసింహ , ఐఎన్టీయూసీ చాందిఖాన్, పట్టణ అధ్యక్షుడు లవ కుమార్ సత్తిరెడ్డి, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు గోదా రాహుల్ గౌడ్, బబ్లు , ఎస్సీ ఎస్సీ సెల్ అధ్యక్షులు హరిప్రసాద్ , కౌన్సిలర్ పడిగెల ప్రదీప్ గోధ శ్రీనివాస్ గౌడ్ , నాగరాజ్ ,అఖిల్ పాల్గొన్నారు.




## అభిమానం చాటుకున్న మేడిగడ్డ రవీంద్ర నాయక్

**అమనగల్లు,విశాలభారతి:** కల్వకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కు టికెట్ రావాలని కోరుకుంటూ సోమవారం వీటాయిపల్లి పరిధిలోని అంజనేయ స్వామి దేవాలయంలో 121 కొబ్బరికాయలు కొట్టి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ నాయక్ మొక్కులు చెల్లించారు. కల్వకుర్తి అభివృద్ధికై అహర్నిశలు కృషి చేస్తూ అన్ని వర్గాల సామాజిక శ్రేయస్సుకై వారి యొక్క అభివృద్ధికి కృషి చేసే నాయకుడు జైపాల్ యాదవ్ కె బిఆర్ఎస్ టికెట్ ఇవ్వాలని కోరుతూ మొక్కు చేసుకున్నన్నారు. మేడిగడ్డ గ్రామ అధ్యక్షుడు శంకర్ నాయక్,ఉపాధ్యక్షులు రాములు నాయక్,నాయకులు శ్రీను నాయక్ లక్ష్మణ స్వామి శ్రీకాంత్ స్వామి పాల్గొన్నారు.

# అప్పుడు మైదానంలో ఇప్పుడు ఫోన్లలో

**మొబైల్ ఫోన్లు,టీవీలకు అడిక్ట్ అవుతున్న చిన్నారులు.**




**షాద్ నగర్,విశాలభారతి:** ఈ కాలంలో పిల్లలు స్మార్ట్ ఫోన్లతోనే ఎక్కువసేపు గడుపుతున్నారు. స్కూళ్లకు వెళ్లి వచ్చిన తర్వాత పిల్లలు ఆడుకోవడానికి ఆటస్థలాలు లేక టీవీలు, సెల్ ఫోన్లకే పరిమితమవుతున్నారు. దీంతో పిల్లలలో ఫిట్నెస్ లెవెల్స్ పూర్తిగా పడిపోతున్నాయి. దీంతో రోజురోజుకు పిల్లలలో ఒత్తిడి పెరిగి మానసిక ఎదుగుదల లోపించడమే కాకుండా చాలామంది చిన్నారులు అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు.ఒకప్పుడు చదువుతోపాటు ఆటలకు ప్రాధాన్యత ఇచ్చేవారు. ఏమాత్రం కాళీ సమయం దొరికినా పిల్లలు ఆటలు ఆడేందుకు గ్రౌండ్ కు పరిగెత్తేవారు. పట్టణాలలో, నగరాలలో పుట్టగొడుగుల్లా స్కూలు వెలుస్తున్నాయి. కానీ కనీసం పిల్లలు ఆడుకోవడానికి వాటికి ప్లేగ్రౌండ్ ఉండటం లేదు.ప్రస్తుతం స్థలాలకు భారీగా డిమాండ్ పెరుగుతుండటంతో గ్రామాల్లో కూడా ఖాళీ స్థలాలలో యజమానులు ఫినిషింగ్ ఏర్పాటు చేసుకుంటూ ఉండడంతో పిల్లలు ఆటలు ఆడుకోవడానికి మైదానాలు లేక ఆటలకు అవకాశం లేకుండా పోయింది.నలుగురిలో కలిసేందుకు భయపడటం,చిన్న చిన్న విషయాలకే అతిగా ప్రవర్తించడంలాంటివి పిల్లలు ప్రవర్తిస్తున్నారు.పిల్లలు మొబైల్ ఫోన్ లలోనే ఆటలకు ప్రాధాన్యత ఇస్తూ తమ ఆరోగ్యాన్ని చేతులారా పాడుచేసుకుంటున్నారు. ప్లే గ్రౌండ్లు లేక మొబైల్ లకు,టీవీలకు అడిక్ట్ అవుతున్నారు.దాంతో ఒబిసిటీ లాంటి దీర్ఘకాలిక వ్యాధులు,కంటి సమస్యలతో పిల్లలు బాధపడాల్సివస్తుంది.ఆధునిక టెక్నాలజీకి అలవాటు పడ్డ పిల్లలు మైదానాలకు వచ్చి ఆటలు ఆడటం పూర్తిగా మర్చిపోయారు.

### పిల్లలు ఎప్పుడు చూసిన ఫోన్ లే ...



**పిల్లలు ఎప్పుడు చూసిన ఫోన్ లే పట్టుకొని ఉంటున్నారు.ఆ ఫోన్ లలోనే ఆటలు ఆడుతున్నారు. ఖాళీ స్థలాలు లేక బయటకు వెళ్లలేని పరిస్థితులు.దీంతో పిల్లలు ఫోన్,టీవీ లకు అత్తుకుపోతున్నారు. ఎప్పుడు చూసినా ఫోన్లలో మొఖం బెట్టే కనిపిస్తున్నారు.ఎంత చెప్పిన వినడంలేదు. స్కూల్లకు సెలవ్ ఉందంటే పిల్లలు ఇక తల్లిదండ్రులకు ఫోన్ లు దొరకనిస్తలేరు.**

వీరేందర్ నాయక్, షాద్ నగర్ నియోజకవర్గం.

### ఆటలు ఆడటానికి స్థలమే ఉండటం లేదు



**బయటకు పోయి ఆటలు ఆడటానికి స్థలమే ఉండటం లేదు.పొలాలకు ధరలు పెరగడంతో వున్న జాగాలన్ని ఫినిషింగ్ చేసి లోపలకు ఎవ్వరిని రానివ్వడం లేదు. ఆడుకోవడానికి చిన్న స్థలం కూడా దొరకడం లేదు. దీంతో ఆడుకోవడానికి మొబైల్ ఫోన్లు దిక్కయ్యాయి.చాలా స్కూళ్లలో,కాలనీలలో ఆడటానికి ప్లేసు కూడా ఉండటం లేదు.అధికారులు నూతనంగా కాలనీలు ఏర్పాటు అయ్యేటప్పుడు ఆటస్థలం ఉండేవిధంగా చూస్తే బాగుంటుంది.**

కౌముద్ గౌడ్,విద్యార్థి.



## మార్కెట్లో నోరురించే సీతాఫలాలు

**అమనగల్లు,విశాలభారతి:** ప్రతి ఏటా వర్షాకాలంలో చెరువులు,గుట్టల ప్రాంతాల్లో ఉచితంగా లభించే ఏకైక ఫలం సీతాఫలం. పేదోడి ఆపిల్ గా పిలువబడే సీతాఫలం మాట వింటేనే నోరూరుతుందని, పండులో తియ్యదనంతో పాటు పోషకాలు విరివిగా ఉండడంతో ప్రతి సీజన్ లో ప్రతి ఒక్కరూ సీతాఫలాలు తినాలని వైద్యులు సూచిస్తున్నారు. ఇవి తింటే మనిషి శరీరంలో రోగ నిరోధక శక్తి పెరగడమే కాక దీర్ఘకాలిక రోగాలను అదుపు చేసే శక్తి సైతం కలుగుతదని వారు పేర్కొన్నారు. అతితక్కువ ధరకు లభించే సీతాఫలాలకు ఈ సీజన్ లో వర్షాలు సమృద్ధిగా పండడంతో ఫలాల దిగుమతి పెరిగింది.ప్రస్తుత సమయంలో ఉపాధి అవకాశాలు పెద్దగా లేకపోవడంతో రెక్కల కష్టంపై ఆధారపడి జీవించే కూలీలకు సీతాఫలాల సేకరణ ఉపాధిగా మారింది. ఈ ప్రాంతంలో ప్రభుత్వ అటవీ భూములు ఎక్కువగా ఉండడంతో ప్రత్యేకంగా గిరిజనులు సీతాఫలాల సేకరణ చేపట్టి ఉపాధి పొందుతున్నారు. సేకరించిన సీతాఫలాలను అమనగల్లు నుంచి కడ్తాల వరకు జాతీయ రహదారిపై బుట్టలో పెట్టి విక్రయాలు చేస్తూ జీవనోపాధి పొందుతున్నారు. రహదారిపై బుట్టలో అలంకరించి పెట్టిన సీతాఫలాలను చూస్తే చూపరులను ఆకట్టుకుంటున్నాయి. రోడ్డుపై శ్రీశైలం వెళ్లే వాహనదారులు వాటిని కొనుగోలు చేసి తీసుకువెళ్తుండడంతో కూలీలకు ఆసరాగా మారింది.



## 24వ తేదీన గురుకుల స్పాట్ కౌన్సిలింగ్

**మిర్యాలగూడ , విశాల భారతి :** ఈ నెల 24న అవంతిపురం గిరిజన గురుకుల బాలుర కాలేజీలో బైపీసీ గ్రూప్ లో ఉన్న 14 ఖాళీలు, సీఈసీ గ్రూప్ లో ఉన్న 14 ఖాళీల భర్తీకి గిరిజన బాలుర విద్యార్థులు మాత్రమే స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహిస్తామని కాలేజీ ప్రిన్సిపాల్ కోడుమూరి సుధాకర్ తెలిపారు. హాజరయ్యే విద్యార్థులు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు, మూడు సెట్ల జిరాక్స్ కాపీలు, నాలుగు పాస్ పోర్ట్ సైజు ఫోటోలు తీసుకొని ఉదయం 11 గంటలకు కళాశాలలో హాజరు కావాలని తెలిపారు. 2023 మార్చిలో 10వ తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలని, మెరిట్ మార్కులు సాధించిన వారికి ప్రాధాన్యముంటుందని తెలిపారు.



## భక్తిశ్రద్ధలతో నాగుల పంచమి

**అమనగల్లు,విశాలభారతి:** అమనగల్లు, కడ్తాల్, తలకొండపల్లి, మాడ్గుల పలు గ్రామాల్లో సోమవారం నాగుల పంచమి వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పుట్టలో పాలుపోసి ప్రత్యేక పూజలు చేశారు.నాగుల పంచమి సందర్భంగా వివిధ దేవాలయాల్లో భక్తుల సందడి నెలకొన్నది. కడ్తాల్ మైసిగండి మైసమ్మ దేవాయలం వద్ద మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించి పుట్టలో పాలు పోశారు.అనంతరం ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు.

## ముదిరాజులకు ఆత్మగౌరవం ఉంటే బిఆర్ఎస్ నుండి బయటికి రావాలి



**బియస్పి నియోజకవర్గ ఉపాధ్యక్షులు ప్రశాంత్ ముదిరాజ్.**

**షాద్ నగర్,విశాలభారతి:** రాష్ట్రంలో 50 లక్షల మందికి పైగా ఉన్నటువంటి ముదిరాజులకు ఒక్క టికెట్ కేటాయించక పోవడం వారిపై కేసీఆర్ కు ఎంత చిన్నచూపు ఉందో అర్థం అవుతుందని,ఆత్మగౌరవం ఉంటే బిఆర్ఎస్ నుంచి ముదిరాజులు బయటకు రావాలని బియస్పి నియోజకవర్గ ఉపాధ్యక్షులు ప్రశాంత్ ముదిరాజ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం విడుదల చేసిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల లిస్ట్ లో దాదాపు రాష్ట్రంలో 50 లక్షల మందికి పైగా ఉన్నటువంటి ముదిరాజులకు, 60 లక్షల మందికి పైగా ఉన్నటువంటి కురుమలకు ఒక్క టికెట్ కూడా ఇవ్వకపోవడం ఆ కులాల పైన కేసీఆర్ కు ఎంత చిన్నచూపు ఉందో అర్థం అవుతుందన్నారు.అదే విధంగా కమ్మరి, కుమ్మరి, చాకలి, వడ్ల, మంగలి తదితర కులాలను కూడా కేసీఆర్ పట్టించుకోకపోవడం చాలా దారుణమన్నారు. ఇప్పటికైనా తెరాసలో ఉన్నటువంటి ముదిరాజులు, కురుమలు, కమ్మర్లు, వడ్ల, మంగలి, చాకలి తదితర కులాల వాళ్ళు బిఆర్ఎస్ పార్టీని వీడాలని గ్రామస్థాయి నుండి టిఆర్ఎస్ పార్టీని బహిష్కరించాలని ఆయన కోరారు.



## రైతులు వానాకాలం పంట వివరాలను నమోదు చేసుకోవాలి

**- వ్యవసాయ శాఖ ఏడి రాజారత్నం.**

**షాద్ నగర్,విశాలభారతి:** ప్రతి రైతు వానాకాలం పంటల వివరాలు నమోదు చేసుకోవాలని వ్యవసాయ శాఖ ఏడి రాజారత్నం సూచించారు. సోమవారం మండలపరిధిలోని కాకునూరు, అల్వాల గ్రామంలో రైతులు సాగుచేసిన పంటలను ఆయన పరిశీలించారు.ఈసందర్భంగా ఏడిఏ మాట్లాడుతూ ఇప్పటికే ఎర్రనేలల్లో సాగుచేసిన మొక్కజొన్న పంటకు నష్టం వాటిల్లిందని నల్లరేగడి భూములలో ఉన్న మొక్కజొన్నను కాపాడుకోవాలంటే లీటరు నీటిలో రెండు గ్రాముల యూరియా ద్రావణాన్ని పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించారు. రైతులు మొక్కజొన్న పంటను కాపాడుకోవాలంటే నీటి తడులను అందించాలని రైతులకు సూచించారు. మండలంలో 12 వేల ఐదువందల ఎకరాలలో మొక్కజొన్న పంటను సాగు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని శిరీష, ఏఈఓ లు వినయ్, సుధ రైతులు పాల్గొన్నారు.



## అమిత్ షా సభను సక్సెస్ చేయాలి

**బీజేపీ రాష్ట్ర నాయకుడు నరేందర్‌రావు**

**పాలేరు, విశాల భారతి :** ఆగస్టు 27న ఖమ్మంలో జరగబోయే అమిత్ షా భారీ బహిరంగా సభను సక్స్ చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యకవర్గ సభ్యులు తక్కెళ్లపల్లి నరేందర్‌రావు పిలుపునిచ్చారు. 'ఎమ్మెల్యే ప్రవాస్ యోజన'కార్యక్రమంలో భాగంగా ఖమ్మం జిల్లా పాలేరు అసెంబ్లీ కి పర్యవేక్షకుడు, ఒడిశా రాష్ట్ర బ్రహ్మగిరి ఎమ్మెల్యే లలితేంద్ర బిద్యాధర్ మహపాత్రో తో కలిసి సోమవారం తిరుమలయపాలెం మండలంలో పర్యటించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ స్థానిక సమస్యలు, బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. పార్టీ అంతర్గత విషయాలపై నాయకులు, కార్యకర్తలకు మహాపాత్రో సూచనలు చేశారు. భారీగా జనసమీకరణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవి, జిల్లా అధికార ప్రతినిధి విజయ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ సంతోష్ రెడ్డి, మండల అధ్యక్షుడు బొడ్డుపల్లి ప్రసాద్, గంట్ల లక్ష్మారెడ్డి, బోడ వెంకట్ రామ్, యలగందుల వీరభద్రం పాల్గొన్నారు.




## కేసీఆర్ సంక్షేమ పథకాలే మళ్లీ గెలిపిస్తాయ్

- **మిర్యాలగూడ ఎమ్మెల్యే భాస్కర్ రావు**
- **టికెట్ ప్రకటనతో పార్టీ క్యాడర్ సంబరాలు**

**మిర్యాలగూడ, విశాల భారతి :** రాష్ట్రంలో కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే తనను మళ్లీ గెలిపిస్తాయని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు అన్నారు. సోమవారం బీఆర్ ఎస్ అధినేత కేసీఆర్ భాస్కర్‌రావును మరోసారి ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ ప్రకటించడంతో హైదరాబాద్ నుంచి మిర్యాలగూడ వచ్చిన భాస్కర్‌రావుకు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాస్కర్ రావు అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, మిర్యాలగూడ నియోజకవర్గం అభివృద్ధి కృషికి మరోసారి తనకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించిన సీఎం కేసీఆర్, విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్వర్ రెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కేసీఆర్ డైరెక్షన్‌లో మిర్యాలగూడ పట్టణాన్ని, నియోజకవర్గాన్ని, అద్భుతంగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ నాయకులకు, ప్రజాప్రతినిధులకు, కార్యకర్తలకు, అభిమానులకు తన వెన్నంటే ఉన్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. మిర్యాలగూడ ను జిల్లా చేసే వరకు వొదిలిపెట్టనని, విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్వర్ రెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, సహచర ఎమ్మెల్యే లతో కలిసి సీఎం కేసీఆర్ కి జిల్లా ఏర్పాటు పై పలుమార్లు వినతిపత్రం అందజేశామని, వారు సమ్మకంగానే ఉన్నట్లు తెలిపారు. పెండింగ్ పనులను సకాలంలో పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ కార్పొరేషన్ చైర్మన్ తిప్పన్న విజయసింహారెడ్డి, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్, వైస్ చైర్మన్ కుర్రవిష్ణు, డిసిఎంఎస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, జడ్పిటిసి లలితహాతిరం నాయక్, పార్టీ నాయకులు షేక్ మదర్ బాబా, పెద్ది శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపిటిసిలు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## బీసీల సింహగర్జన ను సక్సెస్ చేయండి

**రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ**

**సూర్యాపేట, విశాల భారతి :** సెప్టెంబర్ 5న సూర్యాపేటలో జరిగే బీసీ సింహ గర్జనను సక్సెస్ చేయాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఐఎంఏ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన బీసీ సంక్షేమ సంఘం జిల్లా సన్నాహక సమావేశాన్ని, బీసీ సంఘం నాయకులు భూమన్న యాదవ్, డాక్టర్ రామ్మూర్తి యాదవ్ తో కలిసి బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు వీరబోయిన లింగయ్య యాదవ్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ పార్టీలు జనాభా ధామాషా ప్రకారం బీసీలకు పార్లమెంట్, అసెంబ్లీలో 50 శాతం సీట్లు కేటాయించాలని అన్ని పార్టీలు పార్లమెంట్లో బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. బీసీలకు బీసీ బందు, కొన్ని కులాలకే కాకుండా బీసీ వర్గంలో ఉన్నటువంటి అన్ని కులాలకు బీసీ బందును వెంటనే తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేయాలని తెలిపారు. బీసీల కులగణన తక్షణమే చేపట్టి ఆ లెక్కల వివరాలను బహిరంగంగా వెల్లడించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ ,బీసీలు 77 సంవత్సరాలుగా వెనకబడి పోతున్నారని ఇకనైనా బీసీలను గుర్తించి అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు తగిన ప్రాధాన్య ఇవ్వకపోతే రాజకీయ పార్టీలకు భవిష్యత్తు ఉండదని హెచ్చరించారు. బీసీలు ఏకతాటిపై నిలబడి రాజ్యాధికారం కోసం పాటు పడాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే సూర్యాపేట లో బీసీ నాయకుల ఎదుగుదలను చూసి ఓర్వలేక బయటికి పంపిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో పార్టీలు బీసీలకు 50 శాతం సీట్లు కేటాయించకపోతే తగిన గుణపాఠం బీసీలు చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దూదిపాళ్ల ధనుంజయ నాయుడు, మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎలిమినేట్ రమేశ్, పచ్చిపాల రామకృష్ణ, దేగల రమేష్, విశ్వకర్మల జిల్లా అధ్యక్షుడు పోతుగంటి వీరాచారి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణమాచారి, శ్రీనివాస్ నాయుడు, నల్గొండ జిల్లా బిసి సంఘం అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ, జటంగి వెంకట్ నరసయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన దేవేందర్ నాయక్

**దేవరకొండ, విశాల భారతి:** పట్టణంలోని సాయి రమ్య ఫంక్షన్ హాల్ లో శేరిపల్లి సర్పంచ్ రమావత్ తుల్చ నాయక్, పద్మ దంపతుల కుమారుడు అభిలాష్, శశికళ వివాహా విందుకు మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, రైతు బంధు అధ్యక్షులు శిరందాసు కృష్ణయ్య, మున్సిపాలిటీ మాజీ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. దేవేందర్ నాయక్ తో పాటు ఎంపీటీసీ బిక్కు నాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య, భరత్, నారాయణ సింగ్, ధరమ్ సింగ్, గౌడ్ శ్రీను,చందు నాయక్, కంబాలపల్లి ఆనంద్, యువజన నాయకులు ముడావత్ దినేష్, వంశీ, సుదర్శన్ తదితరులు ఉన్నారు.

## బిజేపి విజయానికి సైనికుల్లా పనిచేయాలి



**బాల్కొండ,విశాలభారతి:** బిజేపి విజయానికి సమిష్టిగా కృషి చెయ్యాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు.సోమవారం నిర్మల్ లో మాస్టర్ ప్లాన్ రద్దు కోసం బిజెపి నాయకుడు మాజీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి నిర్వహిస్తున్న 6వ రోజు నిరాహర దీక్షకు మద్దతు తెలపడానికి వెళ్తున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు,కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బాల్కొండ బైపాస్ వద్ద బిజెపి నాయకులను కలిశారు.బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ ఏలేటి మల్లికార్జున్ రెడ్డి ఇతర బీజేపి లీడర్ లు అతనికి స్వాగతం పలికి సన్మానించారు.ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో బిజెపి విజయానికి కార్యకర్తలందరు సైనికుల్లా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దోళ్ళు గంగారెడ్డి,పల్లె గంగారెడ్డి,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

**అందించిన ఆనంద్ కృష్ణారెడ్డి**

**బొల్లారం మున్సిపాలిటీ, విశాల భారతి:** బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో గాంధీనగర్లో నివాసముంటున్న బాబు భార్య సునీత బాలింతరాలు అనారోగ్యంతో మృతి చెందడంతో సోమవారం నాడు అంత్యక్రియల నిమిత్తం ఆ కుటుంబానికి కె.జె.ఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి 10 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్నిఅందజేశారు. ఆనంద్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ నిరుపేద కుటుంబాల వారికి తన సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు.



# రుద్రారంలో ఘనంగా శ్రావణ మాసం బోనాలు

**పాల్గొన్న కాంగ్రెస్ నేత కాట శ్రీనివాస్ గౌడ్**



**పటాన్ చెరువిశాలభారతి :** శ్రావణ మాసం బోనాల పండుగ సందర్భంగా పటాన్ చెరు మండలం రుద్రారం గ్రామంలో బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ పటాన్ చెరు నియోజకవర్గ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తొట్టెల ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల్ ప్రెసిడెంట్ సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, హరిప్రసాద్ రెడ్డి, రాష్ట్ర ఎస్సి సెల్ కన్వీనర్ నరసింహ, నాయకులు రాధా క్రిష్ణ, నందీశ్వర్, నారాయణ, ప్రభు, లక్ష్మారెడ్డి, రాజిరెడ్డి, అశోక్, గోపాల క్రిష్ణ, సందీప్, వెంకట్ గౌడ్, యాదగిరి, రుక్మారెడ్డి, ప్రహ్లాద రెడ్డి, సమీర్, శ్రీకాంత్ రెడ్డి, లడ్డు, కృష్ణ, నర్సింహులు, ఆంజనేయులు పాల్గొన్నారు.

# వైభవంగా నాగుల చవితి..



**నారాయణఖేడ్,విశాల భారతి:** నారాయణఖేడ్ పట్టణంలో మహిళలు నాగుల చవితి పండుగ వైభవంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఉదయాన్నే నిద్ర లేచి శ్రావణ మొదటి సోమవారం పూజల అనంతరం, ఆయా టెంపుల్లకి వెళ్లి పాము పుట్టలో పాలు పోసి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా పంటలు బాగా పండి, వర్షాలు సమృద్ధిగా కురి, అందరూ బాగుండాలని నాగదేవతను మహిళలు, చిన్నారులు కోరారు.

# మోడీ పాలన మేగజీన్ ను ప్రముఖులకు అందజేసిన కర్ణాటక ఎమ్మెల్యే



**నారాయణఖేడ్,విశాలభారతి:** నారాయణఖేడ్ పట్టణంలోని ఎమ్మెల్యే ప్రవాస్ లో భాగంగా లో పర్యటించిన కర్ణాటక బసవకళ్యాన్ ఎమ్మెల్యే శరణు సలగర్ 9 ఏళ్ల మోడీ పాలన సందర్భంగా సంపర్క్ అభియాన్ లో భాగంగా ప్రముఖులతో భేటీ అయ్యారు. మోడీ గారి పాలనకు సంబంధించిన సంబంధించిన పుస్తకాన్ని ప్రముఖ వైద్యులు సంజీవ్ మిటారే కు, వ్యాపారవేత్త బాపు పటేల్ కు అందజేశారు. అనంతరం కమలం గుర్తును గోడపై పేయింట్ చేశారు. ఈ కార్యమంలో బిజెపి అధికార ప్రతినిధి శ్రీ జెనవాడే సంగప్ప, రవిగౌడ్, రజినీకాంత్, సంజు పటేల్, పట్నం మాణిక్, నిజానంద రెడ్డి, దత్తు పాల్గొన్నారు



# ఎన్నికల ప్రచారం షురూ చేసిన ఎమ్మెల్యే చిరుమర్తి

- **వట్టిమర్తిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**చిట్యాల విశాలభారతి:** నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఎన్నికల ప్రచారాన్ని షురూ చేశారు. చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శంకుస్థాపన చేశారు. జాతీయ రహదారి 65 నుండి వట్టిమర్తి గ్రామం మీదుగా వనిపాకల వరకు 1కోటి 16లక్షల రూపాయల తో బిటి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం 20 లక్షల రూపాయలతో హెల్త్ సబ్ సెంటర్, రూ.15 లక్షల సిసి రోడ్డు నిర్మాణ పనులకి శంకుస్థాపన చేశారు. రూ.6లక్షలతో నిర్మించిన బస్ షెల్టర్ ని ప్రారంబించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి అందించటమే ప్రభుత్వ లక్ష్యమని బడుగు బలహీనర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో అధిక మెజారిటీతో గెలిపిస్తే నియోజకవర్గం నీ మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొలను సునీత వెంకటేష్ గౌడ్, చిట్యాల మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రామన్నపేట ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి బలరాం యాదవ్, సర్పంచ్ బుర్రి రవీందర్ రెడ్డి, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, నాయకులు ఆవుల ఐలయ్య, కల్లూరి మల్లారెడ్డి, సుంకరి యాదగిరి, జిట్టా చంద్రకాంత్, వివిధ హోదాలలో ఉన్న నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మూడోసారి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికే బిఆర్ఎస్ టికెట్..

- **సీఎం కేసీఆర్ నమ్మకం. ప్రజల ఆశీర్వాదంతో హ్యాట్రిక్ విజయాన్ని సాధిస్తాం**
- **ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
- **పటాన్ చెరులో బీఆర్ఎస్ శ్రేణులు సంబరాలు**





**పటాన్ చెరువిశాలభారతి :** రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ పటాన్ చెరు అభ్యర్థిగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అభ్యర్థిత్వాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ..తనపైన పూర్తి నమ్మకంతో మూడోసారి పటాన్ చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థిగా ప్రకటించిన సీఎం కేసీఆర్ కు జీవితాంతం రుణపడి ఉంటానని తెలిపారు. సీఎం నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజల ఆశీర్వాదంతో మూడోసారి హ్యాట్రిక్ విజయాన్ని సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి ఇంట్లో సంక్షేమం.. ప్రతి ఇంటి ముంగిట అభివృద్ధి అన్న నినాదంతో ప్రతి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు.

ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రులు కేటీఆర్, తన్నీరు హరీష్ రావు, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.

**బీఆర్ఎస్ శ్రేణుల సంబరాలు..**

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి మూడోసారి బిఆర్ఎస్ పార్టీ టికెట్ కేటాయిస్తూ సీఎం కేసీఆర్ ప్రకటించిన నేపథ్యంలో.. పటాన్ చెరుతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, జిఎంఆర్ అభిమానులు, కార్యకర్తలు టపాకాయలు కాలుస్తూ మిఠాయిలు పంచుతూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీ పటాన్ చెరు పట్టణ అధ్యక్షులు అఫ్జల్ ఆధ్వర్యంలో సంబురాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయకుమార్, కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, దశరథ్ రెడ్డి, మెరాజ్ ఖాన్, భారీ సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ అదిష్టానంపై 'నీలం మధు' నారాజ్

- **బీసీలకు అన్యాయం జరుగుతోంది.. మరో ఉద్యమం తప్పదు**
- **60 లక్షలు ఉన్న ముదిరాజులకు ఒక్క టిక్కెట్ ఇవ్వరా**
- **ముదిరాజులంటే బీఆర్ఎస్ పార్టీకి చిన్న చూపేందుకు**
- **పటాన్ చెరు టిక్కెట్ పై ఆదిష్టానం పునరాలోచించాలి**
- **న్యాయం చేయకపోతే రాజిపడేది లేదు.. రాజీనామా చేస్తా**
- **బీఆర్ఎస్ నేత నీలం మధు ముదిరాజ్**



**పటాన్ చెరువిశాలభారతి:** తెలంగాణలో బీసీలకు అన్యాయం జరుగుతోంది.. మరో బీసీ ఉద్యమం మొదలు పెడతాం అని బీఆర్ఎస్ నేత నీలం మధు ముదిరాజ్ అన్నారు. తెలంగాణలో 60 లక్షలున్నా ఏ ఒక్క ముదిరాజ్ బిడ్డకు బీఆర్ఎస్ టికెట్ ఇవ్వలేదని మండిపడ్డారు. పటాన్ చెరు టిక్కెట్టు పై బీఆర్ఎస్ ఆదిష్ఠానం పునరాలోచించాలని కోరారు. తనకు న్యాయం జరగకపోతే పార్టీకి రాజీనామా చేస్తానని నీలం మధు స్పష్టం చేశారు. తనకు అవకాశం కల్పించకపోవడంతో అనుచరులు, కార్యకర్తలు, అభిమానులతో నీలం మధు భవిష్యత్ కార్యచరణ సమావేశం నిర్వహించి వారి అభిప్రాయాలు తీసుకున్నారు. ముదిరాజ్ లకు ఒక్కసీటు కేటాయించకపోవడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అదిష్టానం పునరాలోచించకపోతే భవిష్యత్ కార్యాచరణ రూపొందిద్దామని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. నియోజకవర్గ ప్రజలు, అనుచరులు, ఎన్ఎంఆర్ యువసేన కార్యకర్తలు ఆవేశపడవద్దని తెలిపారు. అదిష్టానం నుంచి పూర్తిస్థాయిలో స్పష్టత తీసుకున్నాకే ఏం చేయాలనేది ఆలోచిద్దామని తెలిపారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీకి బీసీలు, ముదిరాజులు అంటే అంత చులకనా అని, ముదిరాజ్ ఓట్లు అవసరం లేదా అని ప్రశ్నించారు. బీసీ బిడ్డలందరూ ఐక్యం కావాల్సిన అవసరం ఉందని, పటాన్ చెరు నుంచి మరో బీసీ ఉద్యమం ప్రారంభిద్దామని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ అధిష్టానం పునరాలోచించి పటాన్ చెరు నియోజకవర్గం నుండి తనకు అవకాశం కల్పించాలని కోరారు. లేని పక్షంలో పార్టీకి రాజీనామా చేసి తన భవిష్యత్తు కార్యచరణ ప్రకటిస్తానని నీలం మధు ముదిరాజ్ తెలిపారు.



# ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డిని కలిసిన బాల్ రెడ్డి

బొల్లారం మున్సిపాలిటీ, విశాల భారతి: ముఖ్యమంత్రి కేసీఆర్ పటాన్ చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా మూడవసారి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పేరును ఖరారు చేశారు. మాజీ జెడ్పిటిసి కోలన్ బాల్ రెడ్డి ఎంఎల్ఏ మహిపాల్ రెడ్డిని ఆయన స్వగృహంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. మూడవసారి గెలిచి నియోజకవర్గంలో జిల్లాలో హ్యాట్రిక్ సాధించాలని ఆయన ఆశా భావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సతీష్, వీరప్ప యాదవ్, మాజీ ఎం పి టి సి రత్నం, పుండరీకం, బషీర్, శ్రీశైలం, జయరాజ్, జైపాల్ రెడ్డి, సంగమేష్ తదితరులు పాల్గొన్నారు.



# పిఆర్సి కమిటీ వెంటనే నియమించాలి

- **మధ్యంతర భృతి ప్రకటించాలి**
- **ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రాథోడ్**

**పటాన్ చెరువిశాలభారతి :** స్టేట్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ రామచంద్రపురం మండల శాఖ ఆధ్వర్యంలో మెంబర్షిప్ క్యాంపెన్ కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా పలు పాఠశాలలను సందర్శించిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రాథోడ్ మాట్లాడుతూ.. ఉద్యమ సంఘంగా అనేక సమస్యలపై పోరాడిన సంఘముగా, 75 వసంతాలు పూర్తి చేసుకుని గొప్ప విలువలు కలిగిన ఎమ్మెల్సీలను ఉపాధ్యాయ లోకానికి అందించిన సంఘం ఎస్టియు అని చెప్పారు. సభ్యత్వ నమోదుకు భారీ స్పందన వచ్చిందని తెలిపారు. తమ సంఘం ఉపాధ్యాయుల పక్షాన పోరాడుతుందని ఆయన అన్నారు. పిఆర్సి గడువు ముగిసినందున నూతన వేతన సవరణ కమిటీ నియమించాలని డిమాండ్ చేశారు. కమిటీ రిపోర్టు ఇచ్చి అమలు పరిచే వరకు ఐఆర్ ప్రకటించి అందించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల జిపిఎఫ్ లోన్స్, మెడికల్ బిల్లులు, తదితర పెండింగ్ బిల్లులు అన్నింటినీ క్లియర్ చేయాలని శ్రీనివాస్ రాథోడ్ కోరారు.



# నిరంతరంగా గ్రామాల అభివృద్ధి

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్ చెరు,విశాలభారతి:** నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. జివిఆర్ ఎంటర్ప్రైజెస్ సంస్థ సౌజన్యంతో గ్రామాల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. పటాన్ చెరు మండలం ముత్తంగి గ్రామంలో జివిఆర్ ఎంటర్ప్రైజెస్ సౌజన్యంతో మూడు కోట్ల 50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని గ్రామాలు పట్టణాలకు దీటుగా అభివృద్ధి పథంలో ముందుకు వెళుతున్నాయని తెలిపారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఏర్పాటవుతున్న కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రణాళిక బద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉపేందర్, వైస్ ఎంపీపీ స్వప్న శ్రీనివాస్, ఆత్మ కమిటీ చైర్మన్ కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# టికెట్ విషయం కెసిఆర్ తోనే తేల్చుకుంటా

- **బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి రమేష్**
- **శేరిలింగంపల్లి టికెట్ విషయంలో కెసిఆర్ పునర్ ఆలోచించుకోవాలని బండి రమేష్ విజ్ఞప్తి**
- **శేరిలింగంపల్లి నియోజకవర్గం పుట్టినప్పడే ఎమ్మెల్యేగా పోటీ చేశా**
- **నేను ఇప్పుడు కొత్తగా అడగడం లేదు**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** తెలంగాణ రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో ఉన్న అసెంబ్లీ స్థానాల్లో ముఖ్యమంత్రి కెసిఆర్ 115 స్థానాలను బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించారు.నేపథ్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం అభ్యర్థిగా టికెట్ ఆశించిన తనకు టికెట్ రాకపోవడంతో బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి రమేష్ మియాపూర్ లోని తన క్యాంప్ ఆఫీసులో సోమవారం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ ఇప్పటివరకు పార్టీ అభివృద్ధి, బలోపేతం కోసం అన్ని బాధ్యతలను తూచా తప్పకుండా పని చేశానని అలాంటప్పుడు తనకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వకపోవడం బాధాకరంగా ఉందని బండి రమేష్ తన ఆవేదనని వ్యక్తం చేశారు.నాకంటే పార్టీలోకి తర్వాత వచ్చిన వాళ్లకు ఎమ్మెల్సీలు,ఎమ్మెల్యేలు టికెట్లు ఇచ్చారని,తనకు ఇప్పటివరకు ఏ పదవి ఇవ్వకపోవడం చాలా బాధగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రెండు దశాబ్దాల క్రితం రాజకీయంలో అడుగుపెట్టిన తనకు రాజకీయ నాయకునిగా గుర్తింపునిచ్చిన ప్రజారాజ్యం పార్టీ చిరంజీవి, అల్లు అరవింద్,పవన్ కళ్యాణ్ లకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానన్నారు.ఆ తర్వాత తెలుగుదేశం పార్టీలో ఆర్గనైజేషన్ సెక్రటరీగా పని చేసి చంద్రబాబు ఆదేశాల మేరకు 2014 లో అరికెపూడి గాంధీ విజయం కోసం తాను ఎంతో కృషి చేశానని చెప్పారు. 2016 జిహెచ్ఎంసి ఎన్నికల్లో కేసీఆర్ ఆహ్వానం మేరకు తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పార్టీలో చేరాను. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని పది డివిజన్లోని కార్పొరేటర్లను గెలిపించేందుకు కృషి చేసి గెలిపించుకున్నమన్నారు.

ఖమ్మం కార్పొరేషన్ ఎలక్షన్ లో కూడా ఎంతో కృషి చేశానని గుర్తు చేశారు. ప్రతి ఎన్నికల్లో తన వంతు పాత్ర పోషిస్తూ పార్టీ మునుగోడకు ప్రజా ప్రతినిధుల గెలుపులకు కృషి చేశానని తెలిపారు. సికింద్రాబాద్ పార్లమెంట్ ఇన్చార్జిగా 2018 ఎన్నికల్లో సికింద్రాబాద్ లో ఆరు అసెంబ్లీ సీట్లు గెలిపించేందుకు తన వంతు పాత్రను పోషించామన్నారు. హుజురాబాద్ లో క్లస్టర్ అబ్జర్వర్ గా ఉన్నానని అక్కడ వివిధ సేవలు అందించినట్లు చెప్పారు.ప్రజలకు సేవ చేయడానికి రాజకీయాలోకి వచ్చాను కానీ నాకు అవకాశం రాకపోయినా ఎన్నడూ నిరుత్సాహపడలేదన్నారు.పార్టీ ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలని తెలిపారు. కేటీఆర్ అంటే తనకు అభిమానం తెలంగాణకు పొలిటికల్ హీరో రోల్ మాడల్సి రిసిల్లని లక్ష పైచిలుకు మందిని పార్టీ సభ్యత్వం చేయించాను అన్నారు. శేరిలింగంపల్లి నుంచి పోటీ చేసే అవకాశం ఇవ్వాలని కేటీఆర్ ను అడిగితే తనకు మాట ఇచ్చారని అందుకోసమే పార్టీ కార్యాలయం ఓపెన్ చేశానని బండి రమేష్ తెలిపారు. చాలా బాధగా ఉంది బండి రమేష్.... రెండు దశాబ్దాలకు పైగా పార్టీలకు సేవ చేస్తూ వచ్చాను ప్రజలకు సేవ చేసే అవకాశం ఈసారి వస్తుందని ఆశిస్తున్నాను ఆ అవకాశాన్ని కేసీఆర్ కల్పిస్తారని అనుకున్నాను కానీ,లిస్టులో నా పేరు అనౌన్స్మెంట్ చేయకపోవడంతో చాలా బాధగా ఉందని అన్నారు. ఏమాత్రం అవకాశం ఉన్న టికెట్టు తనకు ఇవ్వాలని కేసీఆర్ కు విజ్ఞప్తి చేశారు.ప్రజల తో ఉంటా ప్రజల కష్ట సుఖాలలో పాలు పంచుకుంటానని బండి రమేష్ తెలియజేశారు.

# పేద విద్యార్థుల చదువుకు జెడ్పిటిసి సహాయం



**అమనగల్లు,విశాలభారతి:** తలకొండపల్లి మం. చెన్నారంకి చెందిన పేద విద్యార్థులు మనోజ్ కుమార్, జ్యోష్ణ చదువులకు సోమవారం జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ 20 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. పేదరికంతో చదువుకు ఇబ్బంది పడుతున్నారన్న విషయాన్ని తెలుసుకున్న ఆయన ఈ సహాయం చేసినట్లు చెప్పారు.



# బిగ్ సితో జర్నీ మెమరబుల్

**: సూపర్ స్టార్ మహేష్ బాబు**

బిగ్ సి'తో మెమరబుల్ ఎక్స్ పీరియన్స్. 20వ వార్షికోత్సవం సందర్భంగా 'బిగ్ సి'కి బిగ్ కంగ్రాచ్యులేషన్'' అని అభినందించారు సూపర్ స్టార్ మహేష్ బాబు. 'బిగ్ సి' 20వ వార్షికోత్సవం వేడుకల్లో పాల్గొన్నారు మహేష్ బాబు. ఈ వేడుకలో శాంసంగ్ గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 5, శాంసంగ్ గెలాక్సీ జెడ్ ఫ్లిప్ 5 ఫోన్స్ ని లాంచ్ చేశారు మహేష్ బాబు. ఈ సందర్భంగా ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ.. 20వ వార్షికోత్సవం సందర్భంగా 'బిగ్ సి'కి బిగ్ కంగ్రాట్యులేషన్. ఇరవై ఏళ్ళు పూర్తి చేయడం అంటే మామూలు విషయం కాదు. బిగ్ సి, స్వప్న కుమార్, వారి టీంకు అభినందనలు. గత రెండేళ్ళుగా వారితో నా అసోషియేషన్ వుంది. ఇది మెమరబుల్ ఎక్స్ పీరియన్స్. వారితో అసోషియేషన్ కొనసాగాలని కోరుకుంటున్నాను'' అన్నారు.

బిగ్ సి ఫౌండర్, సిఎండీ యం. బాలు చౌదరి మాట్లాడుతూ... మహేష్ బాబు గారు ఈ వేడుకలో పాల్గొనడం చాలా ఆనందంగా వుంది. మీ అందరికీ తెలుసు.. గత రెండు దశాబ్దాలు గా బిగ్ సి నెంబర్ వన్ స్థానంలో వుంది. నెంబర్ వన్ అంటే స్టోర్స్, రెవెన్యూ లోనే కాదు.. కస్టమర్స్ అవసరాలని, ప్రాధాన్యతని తెలుసుకొని వారిని ఆనంద పరచడంలో బిగ్ సి విశేష సేవలని అందిస్తోంది. కస్టమర్స్ కు మేము కృతజ్ఞులై వుంటాం. గత ఆర్థిక సంవత్సరానికి బిగ్ సి టర్నోవర్ 1000 కోట్లు వుంది. ఈ ఆర్థిక సంవత్సరానికి 1500 కోట్లు టర్నోవర్ సాధించే దిశగా పనిచేస్తున్నాం. ఆంధ్ర తెలంగాణ తమిళ నాడులో 250 స్టోర్స్ వున్నాయి. మరో రెండేళ్ళలో 150 స్టోర్స్ ని యాడ్ చేయాలని ప్లాన్ చేస్తున్నాం. మేము మొదలుపెట్టినప్పుడు మొబైల్ ఫోన్ డిస్ ప్లే అనే కాన్సెప్ట్ వుండేది కాదు. అక్కడి నుంచి కస్టమర్స్ ప్రాధాన్యత అవసరాలు గుర్తించి, కొత్త టెక్నాలజీలని అందిపుచ్చుకొని సేవలు అందించడం జరుగుతోంది. ఈ దశాబ్దంలో కూడా అదే అంకిత భావంతో కస్టమర్స్ కి సేవలు అందిస్తాం. ఈ విజయం కస్టమర్స్ నమ్మకం, అందరి సమిష్టి కృషితోనే సాధ్యమైయింది'' అన్నారు. బిగ్ సి ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ స్వప్నకుమార్ మాట్లాడుతూ.. ఈ వేడుకకు మహేష్ బాబు గారు రావడం చాలా ఆనందంగా వుంది. బిగ్ సి రెండు దశాబ్దాల జర్నీ పూర్తి చేసింది. ఇది మాకు మెమరబుల్ మూమెంట్. ఈ జర్నీలో వినయంగా చెప్పుకునే విషయం ఏమిటంటే.. ఈ ఇరవై ఏళ్లలో మార్కెట్ లో నెంబర్ వన్ స్థానాన్ని నిలబెట్టుకుంటూ వచ్చాం. కస్టమర్స్ బిగ్ సి బ్రాండ్ పై పెట్టుకున్న నమ్మకం, ప్రోత్సాహం వలనే ఇది సాధ్యపడింది.'' అన్నారు.

# 'ఉస్తాద్ భగత్ సింగ్' షెడ్యూల్ రెడీ

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ , దర్శకుడు హరీష్ శంకర్ తొలిసారి కలిసి ఇండస్ట్రీలో ఆల్ టైమ్ బ్లాక్ బస్టర్స్‌లో ఒకటైన 'గబ్బర్ సింగ్' ను అందించారు. ఈ బ్లాక్‌బస్టర్ కాంబో మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నిర్మాతలు నవీన్ యెర్నేని, వై రవి శంకర్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న మరో స్పెషల్ మూవీ 'ఉస్తాద్ భగత్ సింగ్'తో అలరించబోతుంది. ఈ సినిమా మాసీవ్ షెడ్యూల్ సెప్టెంబర్ 5 నుంచి ప్రారంభం కానుంది. ఈ లెంతీ షెడ్యూల్‌లో పవన్ కళ్యాణ్‌తో పాటు ఇతర తారాగణంపై కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. ఈ షెడ్యూల్ కోసం ఆర్ట్ డైరెక్టర్ ఆనంద్ సాయి, అతని టీం భారీ సెట్‌ను నిర్మించారు. ఈ చిత్రంలో మోస్ట్ హ్యాపెనింగ్ హీరోయిన్ శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తుండగా, రాక్ స్టార్ దేవిశ్రీ ప్రసాద్ సంగీతం సమకూరస్తున్నారు. అయనంక బోస్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా ఛోటా కె ప్రసాద్ ఎడిటర్‌గా పని చేస్తున్నారు. యాక్షన్ సన్నివేశాలకు స్టంట్ డైరెక్టర్ ద్వయం రామ్‌లక్ష్మణ్ కొరియోగ్రఫీ చేస్తున్నారు.



# రామ్ చరణ్ కథ ఏంటని అడిగి మరీ తెలుసుకున్నారు



**జాతీయ పురస్కారం అందుకున్న 'కలర్ ఫోటో', 'తెల్లవారితే గురువారం' చిత్రాల తర్వాత లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై రవీంద్ర బెనర్జీ (బెన్నీ) ముప్పానేని నిర్మించిన సినిమా 'బెదురులంక 2012'. కార్తికేయ గుమ్మకొండ, 'డీజే టిల్లు' ఫేమ్ నేహా శెట్టి జంటగా నటించారు. క్లాక్స్ దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ చిత్రానికి సి. యువరాజ్ సమర్పకులు. ఈ శుక్రవారం సినిమా విడుదలవుతోంది. ఈ సందర్భంగా బెన్నీ మీడియాతో ముచ్చటించారు. ఆ విశేషాలు...**

నేను పుట్టిందీ, పెరిగిందీ హైదరాబాద్‌లోనే! సినిమాలు అంటే ఆసక్తి, ప్రేమ! ఆరేళ్ల పాటు సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేశా. తర్వాత నిర్మాతగా పరిశ్రమలో ప్రవేశించా. ఈ కథలో 'ఫియర్' (భయం) కూడా ఓ పాత్ర పోషిస్తుంది. అందుకని, 'బెదురులంక 2012' అని పెట్టాం. ఓ ఊహాజనిత గ్రామంలో 2012లో 21 రోజులు ఏం జరిగింది? అనేది కథ. మేం చెప్పాలనుకున్న కథను 2012 నేపథ్యం అవసరం. కథ వేరుగా ఉంటుంది. 100 పర్సెంట్ ఫోకస్ అంతా 2012 మీద ఉండదు. కథలో 'ఎక్స్' ఫ్యాక్టర్ ఉండాలని నేను బలంగా నమ్ముతాను. ప్రేక్షకుడిగా సినిమా చూసినప్పుడు... కొత్తదనం ఉండాలని కోరుకుంటా. కథ కుదిరిన తర్వాత మిగతా అంశాలు అన్నీ కుదురుతాయి. ప్రోమో చూసిన తర్వాత 'ఎందుకు ఈ సినిమాకు వెళ్ళాలి' అని ప్రేక్షకులు అనుకోవడానికి ఓ కొత్తదనం కావాలి. నేను అది 'చెక్ లిస్ట్'గా పెట్టుకున్నా. క్లాక్స్ కథ చెప్పినప్పుడు అందులో పాయింట్ నచ్చింది. క్లాక్స్ విజన్ స్క్రీన్ మీదకు రావడానికి ఎక్‌పీరియన్స్డ్ టెక్నీషియన్లు అవసరం అనిపించింది. సంగీత దర్శకుడిగా మణిశర్మ గారు, ఛాయాగ్రాహకుడిగా సాయి ప్రకాష్ గారు... ఎక్కడా కాంప్రమైజ్ కాలేదు. ఆర్టిస్టుల విషయంలో కూడా రాజీ పడలేదు. ఈ సినిమా ట్రైలర్ రామ్ చరణ్ గారు రిలీజ్ చేశారు. ట్రైలర్ విడుదల చేయడానికి ముందు ఆయన ఈ సినిమా కథ ఏంటని అడిగి తెలుసుకున్నారు. ట్రైలర్ చూసిన తర్వాత కాన్సెప్ట్ గురించి మాట్లాడారు. అజయ్ ఘోష్ క్యారెక్టర్ ఎంటరైన తర్వాత సీన్స్ గురించి చెప్పారు. మణిశర్మ గారి మ్యూజిక్ చాలా బావుందన్నారు. ట్రైలర్ చూడటానికి ముందు కార్తికేయ, నేహా శెట్టి పెయిర్ బావుందని చెప్పారు.



# శ్రీలీలకు ప్రతి నెలా పండగే

**టాలీవుడ్‌లో ఇప్పుడు యువ నటి శ్రీలీల హవా నడుస్తోంది. పెళ్లిసందD సినిమాతో తెరంగేట్రం చేసిన ఈ అమ్మాయి ఆ తర్వాత వరుస సినిమాలతో బిజీ అయింది. ఇటీవలి కాలంలో ఇంత తక్కువ సమయంలో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా మరొకరు లేరు. యంగ్ హీరోలతో పాటు స్టార్ హీరోల సరసన నటిస్తోందామె. ప్రస్తుతం శ్రీలీల చేతిలో ఎనిమిది ప్రాజెక్టులు ఉన్నాయి. వీటిలో ఐదు సినిమాల విడుదల తేదీలు కూడా వచ్చాయి. నెలకు ఒకటి చొప్పున వచ్చే నెల నుంచి జనవరి వరకూ శ్రీలీల సినిమాలు విడుదల కానున్నాయి. ముందుగా పోతినేని రామ్ సరసన నటించిన 'స్కంద' ప్రేక్షకుల ముందుకు రానుంది. బోయపాటి శ్రీను దర్శకత్వంలో రూపొందిన ఈ మాస్ ఎంటర్‌టైనర్ సెప్టెంబర్ 15న విడుదల కాబోతోంది. బాలకృష్ణ హీరోగా అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్న 'భగవంత్ కేసరి'లో శ్రీలీల కీలకపాత్ర పోషిస్తోంది. ఈ సినిమా అక్టోబర్ 19న ఈ చిత్రం విడుదల కానుంది. మెగా కాంపౌండ్ హీరో వైష్ణవ్ తేజ్ తో నటిస్తున్న 'ఆదికేశవ' చిత్రం నవంబర్ 10న విడుదల కానుంది. నితిన్‌కు జంటగా నటిస్తున్న 'ఎక్స్ ట్రా' చిత్రం డిసెంబర్ 23న విడుదల కాబోతోంది. ఇక, త్రివిక్రమ్–మహేష్ బాబు కాంబినేషన్ లో 'గుంటూరు కారం' వచ్చే సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు రానుంది. వీటితో పాటు పవన్ కల్యాణ్, విజయ్ దేవరకొండ, నవీన్ పొలిశెట్టి సినిమాలు శ్రీలీల చేతిలో ఉన్నాయి.**

# పొట్టి స్కర్ట్ లో లైగర్ బ్యూటీ



**బాలీవుడ్ స్టార్ చుంకీ పాండే వారసురాలు అనన్య పాండే ఇండస్ట్రీలో అడుగు పెట్టి వరుస సినిమాలతో అలరించే ప్రయత్నం చేస్తోంది బాలీవుడ్ స్టార్ చుంకీ పాండే వారసురాలు అనన్య పాండే ఇండస్ట్రీలో అడుగు పెట్టి వరుస సినిమాలతో అలరించే ప్రయత్నం చేస్తోంది. స్టార్ కిడ్ అవ్వడంతో ఈ అమ్మడికి ఈజీగానే ఇండస్ట్రీ ఎంట్రీ లభించింది. అయితే ఆశించిన స్థాయిలో సక్సెస్ లు దక్కక పోవడంతో ఈ అమ్మడు కాస్త స్లో గా సినిమాలు చేయాల్సిన పరిస్థితి. 2019 సంవత్సరంలో స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ సినిమా తో బాలీవుడ్ లో అడుగు పెట్టింది. ఆ వెంటనే కరోనా కారణంగా సినిమాలు ఎక్కువ రాలేదు. ఇక తెలుగు లో ఈమె లైగర్ సినిమా తో ఆకట్టుకునే ప్రయత్నం చేసింది. లైగర్ సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకుంటే పాన్ ఇండియా హీరోయిన్ గా మంచి గుర్తింపు దక్కించుకునేది. కానీ లైగర్ ఫలితం తారు మారు అయింది. హీరోయిన్ గా ఇప్పుడిప్పుడే స్టార్ డమ్ దక్కించుకుంటున్న అనన్య పాండే తన హాట్ ఫోటో షూట్స్ తో ఎప్పుడో స్టార్ హీరోయిన్ గా మారి పోయింది అనడంలో సందేహం లేదు. హీరోయిన్ గా మరింత బిజీ అయ్యేందుకు ఈమె హాట్ ఫోటోలు ఉపయోగపడే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. తాజాగా పొట్టి స్కర్ట్ లో అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేసి అందరి దృష్టిని ఆకర్షించింది. ఆకట్టుకునే ఈ అమ్మడి ఫిజిక్ కు తోడు రొమాంటిక్ గా ఉండే స్కిన్ షో తో ఈ అమ్మడు రెగ్యులర్ గా ఆకట్టుకుంటూ ఉంది. ఈ ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. థైస్ అందాలను చూపిస్తూ ఈ అమ్మడు చేసిన స్కిన్ షో ఆకట్టుకుంది.**

# షూటింగ్ లో వరుణ్ తేజ్ ఎంతో హెల్ప్ చేశారు

**: హీరోయిన్ సాక్షి వైద్య**



**వైవిధ్యమైన జోనర్స్ కథాంశాలతో సినిమాలు చేయటానికి ఎప్పుడూ ముందుండే హీరోల్లో మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ ఒకరు. తాజాగా ఈయన కథానాయకుడిగా నటించిన యాక్షన్ అండ్ ఎమోషనల్ థ్రిల్లర్ 'గాండీవధారి అర్జున'. ఈ సినిమాలో సాక్షి వైద్య హీరోయిన్‌గా నటించారు. స్టైలిష్ ఫిల్మ్ మేకర్ ప్రవీణ్ సత్తారు ఈ మూవీని తెరకెక్కించారు. శ్రీ వెంకటేశ్వర సినీ క్రియేషన్స్ మీద నిర్మించిన ఈ సినిమా ఆగస్ట్ 25న గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా హీరోయిన్ సాక్షి వైద్య మీడియాతో ముచ్చటించారు. ఆమె చెప్పిన విశేషాలివే.. ఏజెంట్' సినిమా రిలీజ్ కాకముందే కొన్ని షాట్స్‌ను ప్రవీణ్ సార్ చూశారు. ఈ సినిమాకు కొత్త హీరోయిన్ కావాలని అనుకున్నారు. ఐరా పాత్రకు నేను సెట్ అవుతానని అనుకున్నారు. అందుకే తీసుకున్నారు. మంత్రిగా నాజర్ గారి పాత్రకు ఎంతో ఇంపార్టెన్స్ ఉంటుంది. ఆయన పక్కనే కనిపించే నా పాత్ర చాలా బాగుంటుంది. ప్రవీణ్ గారు సన్నివేశాలను తెరకెక్కించే విధానం ఎంతో క్రియేటివ్‌గా ఉంటాయి. భిన్న రకాలుగా తీస్తుంటారు. ఆయన డైరెక్షన్ అద్భుతంగా ఉంది. వరుణ్ తేజ్ పెద్ద ఫ్యామిలీ నుంచి వచ్చాడు.. ఎలా ఉంటాడో అని నేను భయపడుతూ ఉండేదాన్ని. కానీ ఆయనే పిలిచేవారు.. మాట్లాడేవారు. ఆయన ఎంతో ఒదిగి ఉండేవారు.. నాకు ఈ ప్రయాణంలో ఆయన ఎంతో సాయం చేశారు. ఇప్పుడు తెలుగు కొంచెం కొంచెం అర్థం అవుతుంది. ఉస్తాద్ భగత్ సింగ్ షూటింగ్ త్వరలోనే స్టార్ట్ అవుతుంది. నెక్ట్స్ సాయి ధరమ్ తేజ్ గారి సినిమాను చేస్తున్నాను. జూలైలో ఖాళీగా ఉండటంతో ప్రైవేట్ ఆల్బమ్ చేశాను. తెలుగులోనూ అలాంటి అవకాశం వస్తే ప్రైవేట్ ఆల్బమ్‌లో నటిస్తాను.**

# గోట్ గ్లింప్స్ రిలీజ్



జబర్దస్త్ షో తో బుల్లితెర ప్రేక్షకులను ఆకట్టుకున్న సుడిగాలి సుధీర్ ప్రస్తుతం హీరోగా వరుస సినిమాల్లో నటిస్తున్నాడు. ఇప్పటికే మూడు చిత్రాల్లో హీరోగా నటించి తనదైన నటనతో వెండితెర ప్రేక్షకులకూ దగ్గరయ్యాడు. 'పాగల్' ఫేమ్ నరేష్ కుప్పిలి ఈ చిత్రానికి దర్శకత్వం వర్దిస్తున్నారు. మహాతేజ క్రియేషన్స్ పతాకంపై చంద్రశేఖర్ రెడ్డి మొగుళ్ళ నిర్మిస్తున్నారు. ఈరోజు ఈ సినిమా గ్లింప్స్ రిలీజ్ చేసింది చిత్ర యూనిట్. ఈ వీడియోలో సుధీర్ ఒక చేత్తో క్రికెట్ బ్యాక్ పట్టుకుని, మరో చేత్తో సిగరెట్ కాల్చుతూ మాస్ రగ్డ్ లుక్‌లో కనిపిస్తున్నాడు. లియోన్ జేమ్స్ అందించిన బ్యాక్గ్రౌండ్ స్కోర్ హైలెట్ గా ఉంది. . ఇప్పటికే రెండు షెడ్యూల్స్ షూటింగ్ పూర్తయ్యింది. సుడిగాలి సుధీర్ కెరీర్‌లో ఈ చిత్రం మైల్‌స్టోన్‌గా నిలుస్తుంది అని నిర్మాతలు చెప్పారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.